నేటి కందం- నేటికి అందం

నవభారత నిర్మాతగ
నవిరళ కృషి సలిపినట్టి యాత్మీయుండౌ
జవహరుని చితాభస్మము
సవన తలములగు పొలముల జల్లం బడియెన్ !!

(11-6-1964 నెహ్రూ చితాభస్మం పొలాల్లో చల్లబడిన రోజు)



-రాధశ్రీ
సెల్:9494481210



# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website2:www.netinijam.com2 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 E-mail : netinijam93@gmail.com



చురక

అద్భుతంగా అచ్చేదిన్
అయేగా చూడుడింకా
వచ్చే కాలమంతా మనదే
వర్తమానమెందుకింకా
దిగులెందుకు ఎన్నున్నా
దారిద్ర్యపు సొరుగులు
ఆర్థికంగా మన దేశం
అదిగో విశ్వ పరుగులు



-వేల్పుల నారాయణ
9440433475



హైదరాబాద్ బుధవారం 11-6-2025 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026. Posting at BPC-IV, Patrika channel, Nampally, Hyderabad-50 001. సంపుటి :31 సంచిక:238 పేజీలు:6 వెల: రూ.1/-


## ఓటర్లకు అందుబాటులో పోలింగ్ కేంద్రాలు : సీఈవో సుదర్శన్





హైదరాబాద్, జూన్ 10: రాష్ట్రంలో ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు , ఎన్నికల అధికారులను ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ ఆదేశించారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ బూత్‌లను విడగొట్టి కొత్త పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేయాలని సూచించారు. కుటుంబ సభ్యులందరికీ ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు వేసే సదుపాయం కల్పించాలన్నారు. ఓటర్ ఐడీలో మార్పులు, చేర్పుల విషయంలో ప్రజలకు బీఎల్‌ఓలు సహకరించాలన్నారు.

## 11 ఏళ్లలో అద్భుత ప్రగతి.. మోదీ నాయకత్వంతోనే సాధ్యమైందన్న కిషన్ రెడ్డి





హైదరాబాద్, జూన్ 10: గత 11 సంవత్సరాల్లో భారతదేశం అనేక రంగాల్లో అసాధారణ పురోగతి సాధించిందని, ఈ అభివృద్ధి స్థిరమైన మోదీ నాయకత్వం ఉండటంవల్లే సాధ్యమైందని అన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి . విజయవాడలోనేడు జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన "మోదీ ప్రభుత్వం 11 ఏళ్ల అభివృద్ధి " కార్యక్రమాలపై పుస్తకాన్ని విడుదల చేశారు.

అనంతరం కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. గత 11 ఏళ్లలో మోదీ ప్రభుత్వం మీద ఒక్క అవినీతి ఆరోపణ కూడా రాలేదని, ఇది దేశ ప్రజల నమ్మకానికి నిదర్శనమన్నారు. పేద, అణగారిన వర్గాలకు పెద్దపీట వేసేలా మోదీ పాలన ఉండిందని అన్నారు. రైతులు, యువత, మహిళలు ఈ నాలుగు ప్రధాన విభాగాల అభివృద్ధి కోసమే ప్రతి కార్యక్రమం రూపకల్పన చేశారని అన్నారు. భారతదేశం నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిందని, ఇటీవలే 4 ట్రిలియన్ డాలర్స్ ఎకానమీగా మారిందని తెలిపారు. పన్నుల వ్యవస్థలో సమగ్ర మార్పులు చేసి, జీఎస్టీ ద్వారా "వన్ నేషన్ వన్ ట్యాక్స్" లక్ష్యాన్ని సాధించామని తెలిపారు. 2014లో 6.91 కోట్ల పన్నులు కట్టే వారు ఉండగా, ఇప్పుడు 15.66 కోట్లకు పెరిగిందని వివరించారు.

అలాగే మోదీ ప్రభుత్వం రైతుల కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకుందని తెలుపుతూ.. వ్యవసాయ బడ్జెట్ 25,633 కోట్ల నుంచి 1.33 లక్షల కోట్లకు పెరిగిందని, 82% వరకు గిట్టుబాటు ధరలు పెరిగినట్లు వెల్లడించారు. 11 కోట్ల మంది రైతులకు " కిసాన్ సమ్మాన్ నిధి " ద్వారా ఏటా నేరుగా రైతు అకౌంట్ లోకి నగదు అందిస్తామని అన్నారు. అలాగే ఉగ్రవాదం విషయంలో జీరో టాలరెన్స్ పాలసీ అనుసరిస్తున్నామని చెప్పారు. పఠాన్ కోట్ సర్జికల్ స్ట్రైక్, పహల్గావ్ దాడి, ఆపరేషన్ సింధూర్ వంటి చర్యలు భారత్ శక్తిని చాటిచెప్పినట్టు పేర్కొన్నారు. బ్రహ్మోస్, బ్రహ్మాస్త్రం వంటి సామర్థ్యాలు దేశ రక్షణను మరింత బలంగా తీర్చిదిద్దాయని అన్నారు.

మరోవైపు దేశంలో అమృత్ భారత్ పథకం కింద 1300 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తుండగా.. 1.46 లక్షల కి.మీ. జాతీయ రహదారులు, 7.7 లక్షల కిమీ గ్రామీణ రహదారులు నిర్మించామని చెప్పారు కిషన్ రెడ్డి. రైల్వే బడ్జెట్ 29,056 కోట్ల నుంచి 2.42 లక్షల కోట్లకు పెరిగిందని, 136 వందే భారత్ రైళ్లు ప్రారంభించామని వివరించారు. ఇక ఉడాన్ స్కీం ద్వారా సామాన్యులకూ విమానయానాన్ని అందుబాటులోకి తెచ్చామని, 2014లో 71 విమానాశ్రయాలు ఉండగా.. ఇప్పుడు 159కి పెరిగినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 26 ఎఐఐఎంఎస్ ఆసుపత్రులు ఇప్పటికే పనిచేస్తుండగా, మరో 15 నిర్మాణంలో ఉన్నాయని వివరించారు.

బేటీ బచావో బేటీ పఢావో, దీన్ దయాళ్ ఉపాధ్యాయ విద్యుత్ యోజన, ఆర్టికల్ 370 రద్దు, 140 శాటిలైట్‌ల ప్రయోగం, చంద్రుడి దక్షిణ ధృవాన్ని చేరటం వంటి చర్యలు మోడీ ప్రభుత్వం సామాజికంగా, శాస్త్రీయంగా దేశాన్ని ముందుకు నడిపించిందని అన్నారు. ఇక తెలంగాణ రాష్ట్రం గురించి మాట్లాడుతూ.. 2014లో లాభాల్లో ఉన్న రాష్ట్రం, మోడీ విధానాలను పాటించకపోవడంతో ఇప్పటికి 10 లక్షల కోట్ల అప్పుల్లో కూరుకుపోయిందని కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు పురంధేశ్వరి మాట్లాడుతూ, బీజేపీ నేతలు దేశ అభివృద్ధికి మోడీ పాలన ఎంత కీలకమైందో వివరించారు.

## రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైన కమల్ హాసన్

తమిళనాడు, జూన్ 10: తమిళ సినీ నటుడు, మక్కల్ నీది మయ్యం పార్టీ వ్యవస్థాపకుడు కమల్ హాసన తమిళనాడు నుండి రాజ్యసభ కు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో 6 స్థానాలకు గాను 4 స్థానాల్లో పోటీ చేయనున్నట్టు డిఎంకే ప్రకటించింది.

ఒక స్థానాన్ని మిత్రపక్షమైన ఓఔఓ కు కేటాయించగా.. కమల్ ఆ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. పోటీ ఎవరూ లేకపోవడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవమైంది. అయితే కమల్ హాసన్ తో పాటు మిగిలిన డీఎంకే సభ్యుల ఎన్నిక కూడా ఏకగ్రీవమైంది. కాగా రాజ్యసభలోకి కమల్ ఎంట్రీతో ఓఔఓ పార్టీకి మరింత రాజకీయ ప్రాధాన్యత పెరగనుంది. అలాగే తమిళనాడు రాజకీయాల్లో కొత్త ఊపును తీసుకొచ్చే అవకాశం ఉంది. మరోవైపు పెద్దల సభలో తమిళ గళాన్ని మరింత గట్టిగా వినిపించేందుకు సిద్ధమవుతున్నాయి.

## ఆషాఢం బోనాలకు అదిరేలా ఏర్పాట్లు..

### -ఘనంగా నిర్వహిద్దామన్న మంత్రి కొండా సురేఖ

**-28 ఆలయాల్లో బోనాల పండుగ**
**-పొరపాట్లు లేకుండా చూడాలి**
**-బడ్జెట్ లోటు లేదు.. ఇప్పటికే -20 కోట్లు కేటాయింపు**
**-అధికారులకు మంత్రి ఆదేశాలు**

### బోనాల పండుగకు ఘనంగా ఏర్పాట్లు





హైదరాబాద్, జూన్ 10: ఆషాఢం వస్తోంది.. బోనాల పండుగను పొరపాటు లేకుండా అద్భుతంగా నిర్వహించాలని దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. హైదరాబాద్ నగరంలో ప్రతి ఒక్కరూ బోనాల పండుగా ప్రతిష్టాత్మకంగా తీసుకుని జరుపుకుంటారన్నారు. ఈ పండగను విజయవంతం చేయాలని కోరారు.

28 ఆలయాల్లో బోనాల జాతర

సమీక్ష సమావేశంలో మంత్రి సురేఖ మాట్లాడుతూ హైదరాబాద్‌లో 28 ఆలయాల్లో ఆషాఢ బోనాల జాతర జరుగుతుందన్నారు. ఎక్కడా లోటుపాట్లు లేకుండా ఇప్పటి నుంచి యాక్షన్ ప్లాన్ చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కాగా, గోల్కొండ కోటలో బోనాలు సమర్పించుకోవడంతో తెలంగాణ బోనాలు మొదలవుతాయి. ఆషాఢ మాసపు మొదటి గురువారం బోనాలు ప్రారంభమవుతాయి. చివరి ఆదివారం వరకు ప్రతి రోజూ విశేష పూజలు జరుగుతాయి. తొలుత గోల్కొండలో ప్రారంభమైన బోనాలు ముగిసిన తర్వాత వారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం సమర్పిస్తారు. ఆ వారం సికింద్రాబాద్ అంతటా బోనాలు జరుపుకుంటారు. ఆ తర్వాతి నుంచి లాల్ దర్వాజా, ధూల్‌పేట, బల్కంపేట, పాతబస్తీ, కొత్త బస్తీ అమ్మవారి ఆలయాల్లో బోనాల జరుగుతాయి. ఆయా ఆలయాలకు ప్రముఖుల తాకిడి కూడా ఉంటుందని అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

రూ.20 కోట్లు కేటాయింపు

బోనాల పండగకు బడ్జెట్ లోటు చేదని, రూ.20 కోట్లు కేటాయిస్తున్నామని మంత్రి సురేఖ తెలిపారు. గతంలో వచ్చిన సమస్యలు పరిగణనలోకి తీసుకుని ఇప్పుడు ఎలాంటి ఏర్పాట్లు చేయాలన్నది ప్రణాళిక తయారు చేసుకోవాలని సూచించారు. సమీక్షలో హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, డీజీపీ జితేందర్, ఎండోమెంట్ డైరెక్టర్ వెంకట రావు, హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధిపతులు పాల్గొన్నారు.

## రాజస్థాన్‌లో విషాదం... నదిలో ఈతకు వెళ్లి ఎనిమిది మంది మృతి

రాజస్థాన్ జూన్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్);రాజస్థాన్‌లో విషాదం చోటు చేసుకుంది. టోంక్ జిల్లాలోని బనసా నది లో ఈతకు వెళ్లి ఎనిమిది మంది యువత ప్రాణాలు కోల్పోయారు. మరో ముగ్గురిని స్థానికులు రక్షించారు. టోంక్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ వికాస్ సంగ్వాన్ తెలిపిన వివరాల ప్రకారం.. 25 నుంచి 30 ఏండ్ల మధ్య వయసున్న 11 మంది యువత మంగళవారం ఈత కొట్టేందుకు బనసా నదికి వెళ్లారు. అక్కడ నదిలోకి దిగి స్విమ్ చేస్తూ గల్లంతయ్యారు. గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన టోంక్ పోలీసులు.. ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది సాయంతో నదిలో మునిగిపోయిన వారిని రక్షించేందుకు ప్రయత్నించారు. ముగ్గురిని ప్రాణాలతో రక్షించగా.. ఎనిమిది మంది నీటిలో మునిగి మృతి చెందారు. మృతదేహాలను నదిలోనుంచి వెలికి తీసిన పోలీసులు అనంతరం పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఇంటర్ అర్హతతో ఎస్ఎస్‌సీలో ఉద్యోగాలు..

హైదరాబాద్ జూన్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );నిరుద్యోగ అభ్యర్థులకు గుడ్ న్యూస్. స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సీ, గ్రేడ్ డీ ఉద్యోగాలు భర్తీ చేసేందుకు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) ధరఖాస్తులు ఆహ్వానిస్తోంది. దాదాపు 261 ఉద్యోగాల నియామకానికి అధికారులు నోటిఫికేషన్ రిలీజ్ చేశారు. ఈ నోటిఫికేషన్ కు ఆసక్తి, అర్హత ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఖాళీల సంఖ్య: 261

విద్య అర్హత: స్టెనోగ్రాఫర్ గ్రేడ్ సీ పోస్ట్ కు ఇంటర్ పూర్తి చేసి ఉండాలి. అదేవిధంగా ఇంగ్లీష్ లేదా హిందీ భాషలో భాషలో స్టెనోగ్రఫీ వచ్చి ఉండాలి.

వయసు: 18-30 ఏళ్ల లోపు ఉండాలి

దరఖాస్తుకు ప్రారంభ తేది: 6 జూన్ 2025

దరఖాస్తుకు చివరి తేది: 26 జూన్ 2025

ఫీజు చెల్లింపుకు చివరి తేది: 27 జూన్ 2025

దరఖాస్తు సవరణకు డేట్స్: 1జులై నుంచి జూలై 2 వరకు

ఎగ్జామ్ డేట్స్: 2025 ఆగస్ట్ 6 నుంచి ఆగస్ట్ 11

దరఖాస్తు ఫీజు: జనరల్, ఓబీసీ అభ్యర్థులకు రూ.100గా, ఇక ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ, ఎక్స్ సర్వీస్ మెన్, మహిళా అభ్యర్థులకు ఎలాంటి ఫీజు లేదు.


ఎగ్జామ్: జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ నుంచి 50 మార్కులు, జనరల్ అవేర్నెస్ నుంచి 50 మార్కులు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ అండ్ కాంప్రహెన్షన్ నుంచి 100 మార్కులు. మొత్తం 200 మార్కులకు గాను పరీక్ష ఉంటుంది.

పరీక్ష వ్యవధి: 2 గంటలు ఉంటుంది.

ఉద్యోగ ఎంపిక ప్రక్రియ: స్టెనోగ్రఫీ స్కిల్ టెస్ట్, కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక చేస్తారు

దరఖాస్తు విధానం: ఆన్ లైన్

## ఢిల్లీ లో ఘోర అగ్ని ప్రమాదం... ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి



డిల్లీ జూన్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );దేశ రాజధాని ఢిల్లీ లో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. ద్వారకా ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో మంగళవారం ఉదయం పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు.ద్వారకా సెక్టార్-13 లోని శపథ సొసైటీలో మంగళవారం ఉదయం 9:58 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అపార్ట్‌మెంట్‌లోని ఎనిమిది, తొమ్మిది అంతస్తుల్లో మంటలు చెలరేగాయి. క్షణాల్లోనే మంటలు పెద్ద ఎత్తున ఎగసిపడ్డాయి. దీంతో అప్రమత్తమైన నివాసితులు ప్రమాదం నుంచి తప్పించుకునే క్రమంలో భవనంపై నుంచి కిందకు దూకేశారు. అలా ప్రాణాలను కాపాడుకునే క్రమంలో తండ్రి, ఇద్దరు పిల్లలు ప్రాణాలు కోల్పోయారు.ముందుగా పదేళ్ల ఇద్దరు చిన్నారులు ప్రమాదం నుంచి బయటపడేందుకు బాల్కనీ నుంచి కిందుకు దూకేశారు. పిల్లల తండ్రి 35 ఏళ్ల యష్ యాదవ్ కూడా కిందకు దూకాడు. దీంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. అధికారులు వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించగా.. అప్పటికే వారు ప్రాణాలు కోల్పోయినట్లు వైద్యులు నిర్ధరించారు.పలువురు నివాసితులు ఈ మంటల్లో చిక్కుకుపోయినట్లు తెలుస్తోంది.

సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు వెంటనే ఘటనా స్థలికి చేరుకొని ఎనిమిది ఫైరింజన్ల సాయంతో మంటలను ఆర్పివేస్తున్నారు. భవనంలో చిక్కుకుపోయిన వారిని రక్షించేందుకు ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదానికి గల కారణాలు ఇంకా తెలియరాలేదు.

## అక్టోబర్ 2న మహిళా సంఘాల సోలార్ ప్లాంట్ల ప్రారంభం: మంత్రి సీతక్క

హైదరాబాద్ జూన్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: మహిళా సంఘాల సోలార్ ప్లాంట్లను అక్టోబర్ 2న ప్రారంభించాలని మంత్రి సీతక్క అధికారులకు ఆదేశాలు జారీ చేశారు ఐదులోపు పిల్లలకు అవసరమైన శస్త్రచికిత్సలు చేయిస్తామని తెలంగాణ మంత్రి సీతక్క తెలిపారు. త్వరలో బాలభరోసా పథకం ప్రారంభం చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా ఆమె కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడారు... 22 జిల్లాల్లో నవంబర్ లోపు ఇందిరా మహిళా శక్తి భవనాలు నిర్మించాలని చెప్పారు. పాఠశాలలు ప్రారంభం రోజే విద్యార్థులకు యూనిఫాంల పంపిణీ చేయాలన్నారు. వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మిస్తామని సీతక్క పేర్కొన్నారు.

## ప్రజలందరికి భగవంతుడి ఆశీస్సులు ఉండాలి : పులి ప్రసన్న హరికృష్ణ

కరీంనగర్, జూన్ 10: భగవంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పులి ప్రసన్నహరికృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల, మంచి రామి గ్రామాల్లో జరుగుతున్న రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల ఉత్సవాల కార్యక్రమానికి మంగళవారం పులి ప్రసన్న హరికృష్ణ హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆలయాలలో పులి ప్రసన్న హరికృష్ణ పూజలు చేశారు. అంతకుముందు ఆయా గ్రామాల గౌడ కులస్తులు ప్రసన్న హరికృష్ణకు ఘనంగా స్వాగతం పలికారు. ఆయనకు శాలువాలను కప్పి సన్మానం చేశారు.

ఈ సందర్భంగా ప్రసన్న హరికృష్ణ మాట్లాడుతూ.. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు. పడాల అజయ్ గౌడ్, ఎరుకోండ రమేష్ గౌడ్, తిరుపతి గౌడ్, మొల్లుగురి అంజయ్య గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు గుర్రం సత్తయ్య, లక్ష్మణ్, గుర్రం శ్రీనివాస్ శ్రీధర్ హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానంతో భార్యను హత్య చేసిన భర్త

హైదరాబాద్, జూన్ 10: వివాహేతర సంబంధం పెట్టుకుందన్న అపనమ్మకంతో భర్త దాసు భార్యను చున్నీతో ఉరేసి హత్య చేశాడు. సరూర్ నగర్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం? సరూర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధి లింగోజిగూడ డివిజన్ భాగ్యనగర్ కాలనీలో ఉండే ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా కొమ్మనపల్లి గ్రామానికి చెందిన మరియ దాసు(35), సరూర్ నగర్ భాగ్యనగర్ కాలనీకి చెందిన తకాడ అమ్ములుకు 2013లో వివాహం జరిగింది. అప్పటినుంచి సరూర్ నగర్ పరిధిలోని భాగ్యనగర్ కాలనీలోనే నివాసం ఉంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు పాప మహి అశ్విని (11), బాబు(7).

ఈ దంపతులిద్దరూ కొన్నాళ్ల వరకు బాగానే ఉన్నారు. ఏమైందో తెలియదు కానీ.. గత కొంతకాలం నుంచి ఒకరిపై ఒకరు నమ్మకం కోల్పోయి అనుమానించుకోవడం ప్రారంభించారు.


దీంతో వీరిద్దరూ తరచూ గొడవలు పడుతుండేవారు. ఈ క్రమంలోనే సోమవారం అర్ధరాత్రి భార్యాభర్తలిద్దరూ మరోసారి గొడవ పడ్డారు. దీంతో భర్త మరియ దాసు ఉక్రోషంతో రగిలి పోయి అమ్ములను ఎలాగైనా మట్టుబెట్టాలని పథకం పన్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఇంట్లోనే ఆమెకు ఉరేశాడు. అనంతరం ఆమె తండ్రి అర్జున్‌కు సమాచారం అందించి ఇంట్లో నుంచి పరారీ అయ్యాడు. హుటాహుటిన అమ్ములు నివాసం ఉంటున్న ఇంటి వద్దకు అర్జున్ చేరుకున్నాడు. కూతురు మృతదేహాన్ని చూసి తండ్రి బోరున విలపించాడు. ఈ ఘటనపై సరూర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## పెరిగిన భారత్ చక్కెర ఎగుమతులు.. అత్యధికంగా సోమాలియాకే..!

న్యూఢిల్లీ, జూన్ 10: భారత్ చక్కెర ఎగుమతులు పెరుగుతున్నాయి. ప్రస్తుత మార్కెటింగ్ సంవత్సరం 2024-25 జూన్ 6 వరకు భారత్ 5.16 లక్షల టన్నుల షుగర్‌ను ఎగుమతి చేసింది. ట్రేడ్ బాడీ ఆల్ ఇండియా షుగర్ ట్రేడ్ అసోసియేషన్ (ఒఎస్టిఎం) మంగళవారం డేటా ప్రకారం.. చక్కెర మార్కెటింగ్ సంవత్సరం అక్టోబర్ నుంచి సెప్టెంబర్ వరకు నడుస్తుంది. భారతదేశంలో 2024-25 మార్కెటింగ్ సంవత్సరానికి చక్కెర ఎగుమతులను జనవరి 20న కేంద్రం అనుమతిచ్చింది. గరిష్ట ఎగుమతి పరిమాణాన్ని 10 లక్షల టన్నులుగా నిర్ణయించింది. ప్రస్తుత మార్కెటింగ్ సంవత్సరం జూన్ 6 వరకు మిల్లులు మొత్తం 5,16,782 టన్నుల చక్కెరను ఎగుమతి చేశాయి.

ఇందులో 4.09 లక్షల టన్నుల తెల్ల చక్కెర, 81,845 టన్నుల శుద్ధి చేసిన చక్కెర, 25,382 టన్నుల ముడి చక్కెర ఎగుమతి అయ్యింది. దాదాపు 23,219 టన్నుల చక్కెర లోడింగ్ దశలో ఉన్నది. ఇప్పటివరకు జరిగిన మొత్తం ఎగుమతుల్లో అత్యధికంగా సోమాలియాకు గరిష్ఠంగా 1,18,553 టన్నుల చక్కెర ఎగుమతి అయ్యింది.

ఆ తర్వాత శ్రీలంకకు 76,401 టన్నులు, ఆఫ్ఘనిస్తాన్ కు 72,833 టన్నులు, జిబౌటికి 69,609 టన్నులు ఎగుమతులు జరిగాయని ట్రేడ్ అసోసియేషన్ పేర్కొంది. ఈ ఏడాది సెప్టెంబర్‌తో ముగిసే సీజన్‌లో 10 లక్షల టన్నుల చక్కెర ఎగుమతి కేంద్రం జనవరిలో అనుమతి ఇవ్వగా.. మొత్తం ఎగుమతులు 8లక్షల టన్నులకు చేరుకోవచ్చని ట్రేడ్ బాడీ ఆల్ ఇండియా షుగర్ ట్రేడ్ అసోసియేషన్ ఇటీవల తెలిపింది.

# ప్రభుత్వం 11 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాజ్ ఘాట్‌లో లోక్ సంవర్ధన్ పర్వ్ ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 10:సాధికారత, సమ్మిళితత్వం, సాంస్కృతిక పురోగతి తో ప్రభుత్వం 11 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ లోక్ సంవర్ధన్ పర్వ్ ఏర్పాటు చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని 2025, జూన్ 11 నుంచి 15 వరకు న్యూఢిల్లీలోని రాజ్‌ఘాట్‌లోని గాంధీ దర్శన్ వద్ద ఉన్న బిర్సా ముండా లాన్‌లో నిర్వహిస్తారు.

సబ్ కా సాథ్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ దార్శనికతలో భాగంగా మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ముఖ్యమైన పథకాలు, కార్యక్రమాలు, విజయాలను ప్రదర్శించే సమ్మిళిత అభివృద్ధి వేడుకగా దీనిని నిర్వహిస్తారు. మైనారిటీ సమాజాల్లో ముఖ్యంగా చేతివృత్తుల వారు, సంప్రదాయ కళాకారులకు ఆర్థిక సాధికారత అందించే దిశగా మంత్రిత్వ శాఖ నిరంతరం చేపడుతున్న ప్రయత్నాలను ఈ కార్యక్రమం ప్రత్యేకంగా ప్రదర్శిస్తుంది.

ఉత్తర భారత రాష్ట్రాల నుంచి వచ్చిన 50 మంది కళాకారులకు మంచి వేదికను ఈ లోక్ సంవర్ధన్ పర్వ్ కార్యక్రమం అందిస్తుంది. ఇక్కడ వారు తమ సంప్రదాయ కళా ఉత్పత్తులను ప్రదర్శించి, విక్రయించుకోవచ్చు.

అలాగే కొనుగోలుదారులతో సంభాషించడంతో పాటు మార్కెట్ సంబంధాలను ఏర్పరచుకోవచ్చు.

పీఎం వికాస్ (ప్రధానమంత్రి విరాసత్ కా సంవర్ధన్), ఎన్ఎండీఎఫ్‌సీ పథకాలు, విజయగాథలతో సహా మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ముఖ్యమైన కార్యక్రమాలను ప్రదర్శిస్తారు.

ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ నుంచి వచ్చిన కళాకారులు, పాకశాస్త్ర నిపుణులు పాల్గొంటారు.

లక్క గాజులు, చెక్క పెయింటింగ్‌లు, నీల వర్ణంలోని కుండలు, ఎంబ్రాయిడరీ, బనారసీ బ్రోకేడ్, ఫుల్కారీ, తోలు కళాకృతులు, కార్పెట్, నగలు, చెక్క కళాకృతులు తదితర సంప్రదాయ, హస్తకళలను ప్రదర్శించి, విక్రయిస్తారు.

దేశంలో వివిధ ప్రాంతాలకు చెందిన జానపద కళాకారుల ప్రత్యక్ష ప్రదర్శనలతో సహా సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

మైనారిటీ సమాజాల సాంస్కృతిక వారసత్వం, పారిశ్రామిక స్ఫూర్తిని తెలియజేస్తూనే.. మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న సమ్మిళిత అభివృద్ధి ప్రయత్నాలపై అవగాహన పెంచడమే ఈ ఉత్సవ లక్ష్యం.

సంప్రదాయ కళాకారులను ప్రోత్సహించడం, దేశీయ కళారూపాలను పరిరక్షించడం, స్థిరమైన జీవన విధానాలను అందించే విస్తృత ప్రయత్నాల్లో ఇది ఓ భాగం.

వైవిధ్యం, స్థిరత్వం, అభివృద్ధిని ప్రదర్శించే ఈ ఉత్సవాల్లో పాల్గొనాల్సిందిగా మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అందరినీ ఆహ్వానిస్తోంది.

## మహిళలపై అనుచిత వ్యాఖ్యలు -కొమ్మినేనికి 14 రోజుల రిమాండ్

అమరావతి, జూన్ 10: అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాస్ రావుకు కోర్టు రిమాండ్ విధించింది.. . ఈ కేసులో ఏ1గా జర్నలిస్ట్ కృష్ణం రాజు , ఏ2గా కొమ్మినేని శ్రీనివాస్ రావు, ఏ3గా టివి ఛానల్ యాజమాన్యాన్ని చేర్చారు. కేసు నమోదు చేసిన తుళ్లూరు పోలీసులు నిన్న సోమవారం హైదరాబాద్‌లో ఏ2 కొమ్మినేని శ్రీనివాస్‌ను అదుపులోకి తీసుకుని సాయంత్రానికి గుంటూరుకు తీసుకొచ్చారు.

ఇక నేటి ఉదయం గుంటూరు జీజీహెచ్‌లో శ్రీనివాస్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షలు ముగిసిన తరువాత భారీ బందోబస్తు నడుమ కొమ్మినేని మంగళగిరి కోర్టుకు తరలించారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి ఇరువాదనలు విన్న అనంతరం 14 రోజుల రిమాండ్ కు ఆదేశాలు జారీ చేశారు.. దీంతో అయనను జిల్లా జైలుకు తరలించారు..

# విశాఖలో మంత్రి నారా లోకేష్ ప్రజాదర్బార్

## -బాధితుల నుంచి వినతులు స్వీకరణ
## -జోరువానలోనూ ప్రజాదర్బార్ కొనసాగింపు

విశాఖపట్నం, జూన్ 10: ఉత్తరాంధ్రలో తన రెండో రోజు పర్యటనలో విశాఖ పార్టీ కార్యాలయంలో 65వ రోజు



ప్రజాదర్బార్ నిర్వహించారు నారా లోకేష్ . వివిధ సమస్యలతో బాధపడుతున్న సామాన్యుల నుంచి వినతులు స్వీకరించారు. ప్రతి ఒక్కరినీ స్వయంగా కలుసుకుని వారి సమస్యలు విన్నారు. ఆయా వినతులపై అక్కడికక్కడే సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

అనాథలా వదిలేశారు, ఆదుకోండి..

రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు నెలవారీ జీతం చెల్లించడంతో పాటు ఇంటర్ జోనల్ బదిలీలకు అవకాశం కల్పించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజెస్ గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. ఇటీవల తన భర్త మరణించారని, ఉన్న ముగ్గురు పిల్లలు తనను అనాథలా వదిలేశారని, వృద్ధాప్య పెన్షన్ అందించి ఆదుకోవాలని విశాఖకు చెందిన అవ్వా కాంతం విన్నవించారు. రెండేళ్ల క్రితం రోడ్డు ప్రమాదంలో తన భర్త మరణించారని, తమ కుటుంబానికి చెందవలసిన ఆస్తిని అత్త, మామ, మరిది అన్యాయంగా కాజేశారని విశాఖకు చెందిన రెడ్లదిన్నె శ్రావణి మంత్రి నారా లోకేష్ ను కలిసి ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి ఆదరణ లేక ఇద్దరు చిన్నపిల్లలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, విచారించి తగిన న్యాయం చేయాలని కోరారు.

విశాఖ లంకలపాలెం లోని కోనేరు అభివృద్ధి పనుల్లో రూ.1.20 కోట్ల నిధుల గోల్ మాల్ జరిగిందని, దీనిపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని 79వ వార్డు కార్పోరేటర్ రౌతు శ్రీనివాస మంత్రి నారా లోకేష్ ను కలిసి ఫిర్యాదు చేశారు. ఆయా సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

జోరువానలోనూ ఆగని ప్రజాదర్బార్..

విశాఖ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ జోరువానలోనూ కొనసాగింది. మంత్రి నారా లోకేష్ ను స్వయంగా కలిసి పలు సమస్యలపై వినతులు ఇచ్చేందుకు ఉదయం విశాఖ పార్టీ కార్యాలయానికి ప్రజలు పెద్దసంఖ్యలో చేరుకున్నారు. జోరువానలోనూ ప్రజాదర్బార్ ను కొనసాగించిన మంత్రి.. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. చివరి వ్యక్తి వరకు కలిసి అందరితో ఫోటోలు దిగారు.

# విజ్ఞానశాస్త్రాల్లో సహానుభూతి, నైతికత, నిష్పాక్షికతలను భారత్ విశ్వసిస్తుంది - శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, జూన్ 10:కేంద్ర విద్యా శాఖ మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ అధ్యక్షతన హైదరాబాద్ ఐఐటీలో ఈరోజు అంతర్జాతీయ యువ శాస్త్రవేత్తల సదస్సు, గ్లోబల్ యంగ్ అకాడమీ వార్షిక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. హైదరాబాద్ ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి, భారత జాతీయ విజ్ఞాన శాస్త్రాల సంస్థ అధ్యక్షుడు ప్రొఫెసర్ అశుతోష్ శర్మ, హైదరాబాద్ ఐఐటీ నిర్వాహక మండలి (బోర్డ్ ఆఫ్ గవర్నర్స్) అధ్యక్షుడు శ్రీ బి.వి. ఆర్. మోహన్ రెడ్డి, ఇతర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ప్రపంచంలోని నలుమూలల నుంచి ఈ సదస్సుకు హాజరైన యువ శాస్త్రవేత్తలకు తన ప్రసంగంలో శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం సందర్భంగా గ్లోబల్ యంగ్ అకాడమీలో కొత్తగా చేరిన 30 మంది సభ్యులను శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ అభినందించారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం భారత్‌ను, హైదరాబాద్ ఐఐటీని ఎంపిక చేసినందుకు గ్లోబల్ యంగ్ అకాడమీని ఆయన అభినందించారు. ఈ సదస్సు కేవలం శాస్త్రవేత్తల సమావేశం మాత్రమే కాదనీ.. ఆశ, లక్ష్యం, ఉమ్మడి గమ్యాన్ని ప్రతిబింబించే వేదిక అని వ్యాఖ్యానించారు.

వసుధైక కుటుంబం (ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిత) అన్న భావన భారత్‌కు ఓ నినాదం మాత్రమే కాదనీ.. ఇక్కడ ఇదో జీవన విధానమని శ్రీ ప్రధాన్ స్పష్టం చేశారు. భారత్ విజ్ఞానశాస్త్రాన్ని విశ్వసిస్తుందనీ.. ఆ విషయంలో సహానుభూతి, నైతికత, నిష్పాక్షికతతో వ్యవహరిస్తుందని అన్నారు. విజ్ఞానాన్ని అందరితో పంచుకోవాలన్నారు. పేటెంట్లు కాదు, భాగస్వామ్యాలే భవితను తీర్చిదిద్దుతాయని స్పష్టం చేశారు.

భారత అంతర్జాతీయ సంబంధాలకు ఈ విలువలే ప్రాతిపదిక అని మంత్రి వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ సౌర కూటమి, విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమి, మిషన్ లైఫ్ (ఎల్ఐఎఫ్ఈ), ఇండియా సైన్స్ అండ్ రీసెర్చ్ ఫెలోషిప్ వంటి కార్యక్రమాలు విజ్ఞానశాస్త్రం ప్రాతిపదికన విశ్వ బంధుత్వం దిశగా భారత దృక్పథాన్ని ప్రతిబింబిస్తున్నాయన్నారు.

శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు, విధాన నిర్ణేతలు ఏకతాటిపైకి వచ్చి అత్యంత బలహీనులను సాధికారులను చేసేలా వ్యవస్థాగత నిర్మాణాలు, పరిష్కారాలకు ఇది అత్యంత అనుకూలమైన సమయమని ఆయన పేర్కొన్నారు. విజ్ఞాన శాస్త్రాన్ని పరోపకారం దిశగా మళ్లించేందుకు ఈ సదస్సు వేదికగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వికసిత భారత్ లక్ష్యాన్ని సాకారం చేసుకోవడానికి, మానవుడే కేంద్రంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి శాస్త్రవేత్తలు సహకార ధోరణితో మెలగాలని శ్రీ ప్రధాన్ కోరారు.

'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ ఐఐటీ ప్రాంగణంలో ఇతర ప్రముఖులతో కలిసి శ్రీ ప్రధాన్ మొక్కలు నాటారు. తల్లి గౌరవార్థం మొక్కను నాటడమన్నది చిన్న పనే అయినా విస్తృతమైన సందేశాన్నిస్తుందని, అమితంగా ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. ప్రతిఒక్కరూ, ముఖ్యంగా అన్ని ప్రాంగణాల్లోని విద్యార్థులు ఈ హరిత ఉద్యమంలో ముందుండాలన్నారు. సుస్థిరమైన భవిష్యత్తు కోసం ప్రకృతిని కాపాడుకోవడానికి, రక్షించుకోవడానికి ప్రజలు ముందుకు రావాలని ఆయన కోరారు.

గ్లోబల్ యంగ్ అకాడమీ (జీవైఏ), భారత జాతీయ యువ వైజ్ఞానిక సంస్థ (ఐఎన్ వైఏఎస్), భారత జాతీయ వైజ్ఞానిక శాస్త్రాల సంస్థ (ఐఎన్ఎస్ఏ) సహకారంతో- హైదరాబాద్‌లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీహెచ్) అంతర్జాతీయ యువ శాస్త్రవేత్తల సదస్సును (స్వాప్నికుల సదస్సు: అంతర్జాతీయ మార్పు దిశగా విజ్ఞానశాస్త్ర సాధికారత) నిర్వహిస్తోంది. భారత్‌లో మొదటిసారి నిర్వహిస్తున్న ఈ సదస్సు వారం రోజులపాటు జరగనుంది. అంతర్జాతీయ సవాళ్లకు విజ్ఞానశాస్త్ర ఆధారంగా పరిష్కారాలను అందించేలా.. రాబోయే తరం అంతర్జాతీయ వైజ్ఞానిక నిపుణులను ఒక్కచోటకు చేర్చడంలో ఇదో కీలకమైన మైలురాయి. ఈ సదస్సులో 60 దేశాలకు చెందిన 135 మంది అంతర్జాతీయ ప్రతినిధులతో పాటు 65 మంది జాతీయ ప్రతినిధులు పాల్గొంటారు. తద్వారా భాగస్వామ్యంలో వైవిధ్యాన్ని, సమ్మిళితత్వాన్ని గమనించవచ్చు. గ్లోబల్ యంగ్ అకాడమీ (జీవైఏ) వార్షిక సర్వసభ్య సమావేశం కూడా ఈ సదస్సులో భాగంగా ఉంది. అంతర్జాతీయ వైజ్ఞానిక సమాజంలో వర్ధమాన నిపుణుల మధ్య వివరణాత్మక చర్చలు, వ్యూహాత్మక భాగస్వామ్యానికి ఇది అవకాశం కల్పిస్తుంది.

## లారీ -కారు ఢీ .. స్పాట్‌లో ఇద్దరు మృతి

అమరావతి, జూన్ 10: ఏపీలో దారుణమైన రోడ్డు ప్రమాదం జరిగింది. కృష్ణా జిల్లా ఉంగుటూరు మండలం ఆత్కూరు వద్ద లారీని వెనుక నుంచి వచ్చి కారు ఢీ కొట్టింది. చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారిపై జరిగిన ఈ ఘోర ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ప్రమాదంలో మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను విజయవాడ జీజీహెచ్ కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# పల్లా కుటుంబ సభ్యులకు లోకేష్ పరామర్శ



విశాఖపట్నం, జూన్ 10: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తండ్రి, మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం కు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ నివాళులర్పించారు. గత శనివారం ఆయన స్వర్గస్థులయ్యారు. నేడు ఉదయం విశాఖ సీతంపేట లోని పల్లా శ్రీనివాసరావు నివాసానికి చేరుకున్న మంత్రి లోకేష్.. అక్కడ పల్లా సింహాచలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

పల్లా సింహాచలం మంచికి మారుపేరుగా నిలిచారని, విశాఖ-2 ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేశారని ఈ సందర్భంగా ఆయన సేవలను మంత్రి గుర్తుచేసుకున్నారు. పల్లా శ్రీనివాసరావు , ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. పల్లా సింహాచలం మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ శ్రీ భరత్, హోంమంత్రి వంగలపూడి అనిత, సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామితో పాటు ఉత్తరాంధ్ర ప్రాంత ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# స్కూటీని ఢీ కొట్టిన లారీ

కరీంనగర్, జూన్ 10:ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన ప్రమాదంలో ఇద్దరు ఇంజనీరింగ్ విద్యార్థినిలు గాయపడిన సంఘటన పెద్దపల్లి జిల్లా కేంద్రంలో చోటుచేసుకుంది. మంగళవారం పెద్దపల్లికి చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని ఓమసియా, భోజన్నపేటకు చెందిన విద్యార్థిని అక్షయ స్కూటీపై ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలకు వెళ్తుండగా లారీ ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో ఇద్దరు విద్యార్థినిలు గాయపడగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభించారు.

# హైకోర్టులో హరీష్‌రావుకు ఊరట

హైదరాబాద్, జూన్ 10: తెలంగాణ హైకోర్టు లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కు ఊరట లభించింది. 2023 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గెలుపు చెల్లదంటూ బీఎస్పీ అభ్యర్థిగా పోటీలో ఉన్న, ప్రస్తుత కాంగ్రెస్ నేత చక్రధర్ గౌడ్ పిటిషన్ దాఖలు చేశారు.

హరీష్ రావు తన ఎన్నికల అఫిడవిట్‌లో తప్పుడు సమాచారాన్ని అందించాడని అతని ఎన్నికపై అనర్హత వేటు వేయాలని కోర్టును కోరారు. ఆ పిటిషన్ పై ఈ రోజు విచారించిన హైకోర్టు సరైన ఆధారాలు లేకపోవడంతో హరీష్ రావు ఎన్నిక చెల్లదంటూ వేసిన పిటీషన్‌ను కోర్టు కొట్టి వేసింది.

# కంపెనీని తొలగించాలి.. గ్రామస్తుల ధర్నా



అమరావతి, జూన్ 10:దోర్నాల గ్రామ సమీపంలో సీడ్స్ కంపెనీని వెంటనే తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. 2014 సంవత్సరంలో ప్రారంభమైన ఈ కంపెనీ నుంచి వెలువడే దుర్వాసన వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా దీనిపై జిల్లా అదికారుల దృష్టికి తీసుకెళ్లామని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గత రాత్రి సమయంలో సీడ్స్ కంపెనీ నుంచి దుర్వాసన రావడంతో పశువుల కళేబరాలు తీసుకుని వస్తున్నారన్న సమాచారం తెలుసుకుని దోర్నాల గ్రామ ప్రజలు వాహనాలను అడ్డుకొని గ్రామంలోకి తీసుకునివచ్చారు.

రాత్రి నుంచి వాహనాలను వదిలిపెట్టకుండా ఉదయం రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఇవాళ వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర, డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, అధికారులు తహశీల్దార్ సాజిదాబేగం ఘటనా స్థలానికి చేరుకుని గ్రామ ప్రజలతో మాట్లాడే ప్రయత్నం చేశారు. అయితే గ్రామస్తులు వెంటనే ఆ సీడ్స్ కంపెనీని తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.




# భారతదేశం సానుభూతి, నైతికత మరియు సమానత్వంతో కూడిన శాస్త్రాన్ని నమ్ముతుంది - శ్రీ ధర్మేంద్ర ప్రధాన్

న్యూఢిల్లీ, జూన్ 10:కేంద్ర విద్యా మంత్రి శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఈరోజు ఐఐటీ హైదరాబాద్‌లో జరిగిన గ్లోబల్ యంగ్ అకాడమీ వార్షిక సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించారు. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ బి.ఎస్. మూర్తి; ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ అధ్యక్షుడు ప్రొఫెసర్ అశుతోష్ శర్మ; ఐఐటీ హైదరాబాద్ గవర్నర్ల బోర్డు చైర్మన్ శ్రీ బి.వి.ఆర్. మోహన్ రెడ్డి; మరియు ఇతర ప్రముఖులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ తన ప్రసంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ శాస్త్రవేత్తలను సదస్సుకు స్వాగతించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జివైఏలో చేరిన 30 మంది కొత్త సభ్యులను శ్రీ ప్రధాన్ అభినందించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి భారతదేశం మరియు ఐఐటి హైదరాబాద్‌లను ఎంపిక చేసినందుకు గ్లోబల్ యంగ్ అకాడమీని ఆయన అభినందించారు. ఈ సమావేశం కేవలం శాస్త్రవేత్తల సమావేశం మరియు ఆశ, ఉద్దేశ్యం మరియు ఉమ్మడి విధిని సూచించే వేదిక మాత్రమే అని కూడా ఆయన అన్నారు.

భారతదేశానికి, వసుధైవ కుటుంబకం – ఒకే భూమి, ఒకే కుటుంబం, ఒకే భవిష్యత్తు – అనేది కేవలం ఒక నినాదం కాదని, అది ఒక జీవన విధానం అని శ్రీ ప్రధాన్ పేర్కొన్నారు. సానుభూతి, నైతికత మరియు సమానత్వంతో కూడిన శాస్త్రాన్ని భారతదేశం విశ్వసిస్తుందని ఆయన అన్నారు. సైన్స్‌ను పంచుకోవాలి మరియు భాగస్వామ్యాలు, పేటెంట్లు కాదు, భవిష్యత్తును రూపొందించాలి అని కూడా ఆయన అన్నారు.

భారతదేశం యొక్క ప్రపంచ నిశ్చితార్థాలు ఈ విలువలలో పాతుకుపోయాయని మంత్రి హైలైట్ చేశారు, అంతర్జాతీయ సౌర కూటమి, విపత్తు నిరోధక మౌలిక సదుపాయాల కూటమి, మిషన్ లైఫ్ మరియు ఇండియా సైన్స్ అండ్ రీసెర్చ్ ఫెలోషిప్ వంటి చొరవలు భారతదేశం యొక్క విశ్వ బంధుత్వ దార్శనికతకు ప్రతిబింబాలుగా ఉన్నాయి – సైన్స్ ద్వారా ప్రపంచ స్నేహం.

శాస్త్రవేత్తలు, ఆవిష్కర్తలు మరియు విధాన నిర్ణేతలు కలిసి వచ్చి అత్యంత దుర్బలమైన వారిని శక్తివంతం చేసే పర్యావరణ వ్యవస్థలు మరియు పరిష్కారాలను నిర్మించడానికి ప్రస్తుత క్షణం అత్యంత అనుకూలమైనదని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశం జ్ఞానాన్ని ఇతరుల సేవలో మళ్లించడానికి ఒక వేదికగా ఉపయోగపడుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. విక్షిత్ భారత్ దార్శనికతను సాకారం చేసుకోవడానికి మరియు మానవ కేంద్రీకృత అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడానికి శాస్త్రవేత్తలు ఉద్దేశ్య భావనతో మరియు సానుభూతితో సహకరించాలని మరియు సహ-సృష్టించాలని శ్రీ ప్రధాన్ కోరారు.

శ్రీ ప్రధాన్, ఇతర ప్రముఖులతో కలిసి, ఏక్ పెడ్ మా కే నామ్ చొరవలో భాగంగా ఎఎం హైదరాబాద్ క్యాంపస్‌లో మొక్కలు నాటారు. ఒకరి తల్లిని గౌరవించే ఒక చెట్టు లోతైన సందేశం మరియు పెద్ద ప్రభావాన్ని కలిగి ఉన్న ఒక చిన్న చర్య అని ఆయన అన్నారు. ఈ హరిత ఉద్యమానికి నాయకత్వం వహించాలని ఆయన ప్రతి ఒక్కరినీ, ముఖ్యంగా క్యాంపస్‌లలోని విద్యార్థులను ప్రోత్సహించారు. స్థిరమైన భవిష్యత్తు కోసం ప్రకృతిని రక్షించడం, సంరక్షించడం మరియు పెంపకం



చేయడంలో పాల్గొనాలని ఆయన ప్రజలను కోరారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్ గ్లోబల్ యంగ్ అకాడమీ ఇండియన్ నేషనల్ యంగ్ అకాడమీ ఆఫ్ సైన్స్ మరియు ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ సహకారంతో, 2025 జూన్ 8 నుండి 14 వరకు యువ శాస్త్రవేత్తల అంతర్జాతీయ సమావేశం – విజనరీల సంగమం: ప్రపంచ మార్పు కోసం సాధికారత శాస్త్రాన్ని నిర్వహిస్తోంది. భారతదేశంలో మొదటిసారిగా జరుగుతున్న ఈ వారం రోజుల కార్యక్రమం, ప్రపంచ సవాళ్లకు సైన్స్ ఆధారిత పరిష్కారాలపై సహకరించడానికి తదుపరి తరం ప్రపంచ శాస్త్రీయ నాయకులను ఒకచోట చేర్చడంలో ఒక ముఖ్యమైన మైలురాయిని సూచిస్తుంది. ఈ కార్యక్రమంలో 60 దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 135 మంది అంతర్జాతీయ ప్రతినిధులు, 65 మంది జాతీయ ప్రతినిధులు పాల్గొంటారు, తద్వారా నిజంగా వైవిధ్యభరితమైన మరియు సమగ్రమైన వేదికను ఏర్పాటు చేస్తారు. ఇది గ్లోబల్ యంగ్ అకాడమీ యొక్క వార్షిక సర్వసభ్య సమావేశాన్ని కూడా కలిగి ఉంది, ఇది ప్రపంచ శాస్త్రీయ సమాజంలోని ఉద్భవిస్తున్న నాయకులలో లోతైన సంభాషణ మరియు వ్యూహాత్మక నిశ్చితార్థాన్ని సులభతరం చేస్తుంది.

# ఎన్నాళ్లో వేచిన ఉదయం.. ఆటపాటలతో హోరెత్తించిన పూర్వవిద్యార్థులు

మెదక్, జూన్ 10: ప్రతీ ఒక్కరూ దేశ భక్తిని పెంపొందించుకోవాలని మండల విద్యాధికారి జాకీర్ హుస్సేన్ పేర్కొన్నారు.

కోహీర్ మండలంలోని దిగ్వాల్ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో 2005-06 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు మంగళవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. అన్ని వేళల్లో దేశ హితం కోసం పాటుపడాలని సూచించారు.

దిగ్వాల్ పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల్లో చాలా మంది ఉన్నత స్థితికి చేరడం అభినందనీయమన్నారు.

ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఉల్లాసంగా, ఉత్సాహంగా తమ ఆట పాటలతో హోరెత్తించారు. ఒకరినొకరూ తమ యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు యాదగిరి, సతీశ్, రాఘవేంద్రరావు, శ్రీకాంత్‌రెడ్డి, బాబురావు, సంగయ్య, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# BRIC-THSTI 'మోనోక్లోనల్ యాంటీబాడీ థెరప్యూటిక్స్ యొక్క ఆవిష్కరణ

న్యూఢిల్లీ, జూన్ 10:ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్ ఈరోజు తన క్యాంపస్‌లో మోనోక్లోనల్ యాంటీబాడీ థెరప్యూటిక్స్ యొక్క ఆవిష్కరణ మరియు అభివృద్ధిపై ఒక సింపోజియంను నిర్వహించింది. ఈ కార్యక్రమం ఔషధ పరిశ్రమ, స్టార్టప్‌లు, అఖీఆటూలు, వివిధ నిధుల సంస్థలు ( వాధ్వానీ ఫౌండేషన్ వంటివి) మరియు విద్యాసంస్థల నుండి ప్రముఖ నిపుణులను ఒకచోట చేర్చింది, భారతదేశంలో మోనోక్లోనల్ యాంటీబాడీ చికిత్సలను అభివృద్ధి చేయడానికి శాస్త్రీయ జ్ఞాన మార్పిడి మరియు వినూత్న నమూనాలను అన్వేషించడానికి.

ఈ సింపోజియం భారతదేశం యొక్క అభివృద్ధి చెందుతున్న బయోఫార్మాస్యూటికల్ రంగాన్ని మరియు ఈ కీలకమైన ప్రాంతంలో స్వదేశీ ఆవిష్కరణలకు అపారమైన సామర్థ్యాన్ని నొక్కి చెప్పింది. ఆవిష్కరణ మరియు ఆవిష్కరణ యొక్క ప్రారంభ దశల నుండి ప్రారంభించి, సరసమైన మరియు స్వదేశీ సాంకేతికతలను అభివృద్ధి చేయడానికి పరిశ్రమ మరియు విద్యాసంస్థల మధ్య మెరుగైన సహకారం యొక్క తక్షణ అవసరం చర్చలలో కీలకమైన అంశం.

THSTI డీన్ ప్రొఫెసర్ జయంత భట్టాచార్య తన స్వాగత ప్రసంగంలో, ఆవిష్కరణ మరియు ఆవిష్కరణ దశలో పరిశ్రమ మరియు విద్యాసంస్థల మధ్య ప్రారంభ సహకారం యొక్క కీలకమైన ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. దేశానికి గణనీయంగా ప్రయోజనం చేకూర్చే స్వదేశీ మరియు సరసమైన సాంకేతిక పరిజ్ఞానాలను అభివృద్ధి చేయడానికి ఇటువంటి భాగస్వామ్యాలు చాలా ముఖ్యమైనవని ఆయన హైలైట్ చేశారు.

THSTI ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ జి. కార్తికేయన్, మోనోక్లోనల్ యాంటీబాడీస్ రంగంలో భారతదేశం యొక్క గణనీయమైన సహకారాలను మరింత వివరించారు. ప్రస్తుత క్షణం చాలా కీలకమైనదని, సహాయక విధానాలు అమలులో ఉన్నాయని ఆయన గుర్తించారు. విద్యాసంస్థ మరియు పరిశ్రమలు కలిసి పనిచేయగల మరియు సహకరించగల క్లస్టర్‌లను స్థాపించాల్సిన ఆవశ్యకతను ప్రొఫెసర్ కార్తికేయన్ నొక్కి చెప్పారు. నైపుణ్యం కలిగిన సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి ఈ క్లస్టర్‌లు సారవంతమైన నేలగా పనిచేస్తాయని మరియు విభిన్న రంగాలకు చెందాక్టర్ అల్కా శర్మ, శాస్త్రవేత్త మరియు సీనియర్ సలహాదారు, తన ప్రసంగంలో, భారత ప్రభుత్వ డిబిటి యొక్క బయో-ఇ3 విధానం (ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం & ఉపాధి కోసం బయోటెక్నాలజీ) దృష్టిని ఆకర్షించారు, దాని ముఖ్య భాగాలను వివరించారు. ప్రెసిషన్ మెడిసిన్‌లో ఎంఎబ యొక్క కీలక పాత్రను ఆమె నొక్కిచెప్పారు మరియు వాటి అభివృద్ధికి ఆఐ యొక్క పూర్తి నిబద్ధతను పునరుద్ఘాటించారు. బయో-ఇ3 ఇనిషియేటివ్, వ్యాధులను ఎదుర్కోవడానికి మరియు స్థానిక పరిశోధన మరియు అభివృద్ధి సామర్థ్యాన్ని బలోపేతం చేయడానికి, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడానికి మరియు అధిక-నాణ్యత బయోలాజిక్స్‌కు సమాన ప్రాప్యతను నిర్ధారించడం కోసం ఎంఎబ వంటి అధునాతన ప్లాట్‌ఫామ్‌లలో పెట్టుబడి పెట్టడం ద్వారా బయోటెక్నాలజీ స్వావలంబనను ఉత్ప్రేరకపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

# భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వం లక్ష్యం : ఎమ్మెల్యే బాలూనాయక్

నల్గొండ, జూన్ 10:ప్రాజెక్టుల ద్వారా ప్రభావితమైన ప్రజల హక్కులు, జీవన ఉపాధి ప్రభుత్వ బాధ్యత అని, భూ నిర్వాసితుల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం అని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ అన్నారు. వివిధ ప్రాజెక్టుల కింద నిర్వాసితులైన బాధితులకు మంగళవారం దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ముదిగొండ రోడ్డు వద్ద పెద్దగట్టు 10 మంది లబ్ధిదారులకు రూ.13 లక్షలు, అంబా భవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోయిన రైతులు 30 మందికి రూ.32 లక్షలు, నక్కలగండి ప్రాజెక్టులో ముంపునకు గురవుతున్న వారి పునరావాసం కోసం చింతపల్లి గ్రామం వద్ద నిర్మించ తలపెట్టిన ఆర్ అండ్ ఆర్ కాలనీ కోసం సేకరించిన భూముల రైతులు తొమ్మిది మందికి రూ.84 లక్షల విలువైన చెక్కులు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..భూ నిర్వాసితుల కష్టాలను పరిష్కరించడంలో ప్రభుత్వం కీలక భూమిక పోషిస్తుందన్నారు. ప్రభుత్వం తరపున అన్ని విధాలుగా సహాయ పడతామని హామీ ఇచ్చారు. నక్కలగండి ప్రాజెక్టు రిజర్వాయర్ ముంపు నిర్వాసితులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం పరిహారం అందిస్తుందని తెలిపారు. అనంతరం నియోజక వర్గంలో నిర్మాణంలోని వివిధ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల పురోగతిపై, భూ సేకరణ, ఫారెస్ట్ అనుమతులు తదితర అంశాలపై క్యాంప్ కార్యాలయంలో రెవెన్యూ, ఇరిగేషన్, ఫారెస్ట్ అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ ఎస్‌సీ భద్రు, ఈఈ నెహ్రూ నాయక్, రాములు నాయక్, యాదన్ కుమార్, సత్యనారాయణ, ఎస్‌డీసీ యూనిట్ -1 నీల, డీఎఫ్‌ఓ రాజశేఖర్, ఆర్డీఓ రమణా రెడ్డి, ఎఫ్‌డీఓ సంగీత, డీఈలు, ఏఈలు, ఫారెస్ట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సమ్మిళిత అభివృద్ధి వేడుకగా ఈ కార్యక్రమం, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కీలక పథకాలు

న్యూఢిల్లీ, జూన్ 10:సాధికారత, సమ్మిళితత్వం మరియు సాంస్కృతిక గర్వంతో ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2025 జూన్ 11 నుండి 15 వరకు న్యూఢిల్లీలోని రాజ్ ఘాట్‌లోని గాంధీ దర్శన్‌లోని బిర్సా ముండా లాన్‌లో లోక్ సంవర్ధన్ పర్వ్‌ను నిర్వహిస్తోంది.

ఈ కార్యక్రమం సమ్మిళిత అభివృద్ధి వేడుకగా ఈ కార్యక్రమాన్ని ఊహించారు, సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్ అనే దార్శనికత కింద మంత్రిత్వ శాఖ కీలక పథకాలు, కార్యక్రమాలు మరియు విజయాలను ప్రదర్శిస్తుంది. ఇది మైనారిటీ వర్గాల ఆర్థిక సాధికారత కోసం మంత్రిత్వ శాఖ యొక్క నిరంతర ప్రయత్నాలను కూడా హైలైట్ చేస్తుంది, ముఖ్యంగా చేతివృత్తులవారు మరియు సాంప్రదాయ చేతివృత్తులవారి ఆర్థిక సాధికారత కోసం మంత్రిత్వ శాఖ యొక్క నిరంతర ప్రయత్నాలను కూడా ఇది హైలైట్ చేస్తుంది.

ఈ లోక్ సంవర్ధన్ పర్వ్ ఎడిషన్ భారతదేశంలోని ఉత్తర రాష్ట్రాల నుండి 50 మందికి పైగా కళాకారులకు ఒక శక్తివంతమైన వేదికను అందిస్తుంది, దీని వలన వారు సాంప్రదాయ చేతిపనులను ప్రదర్శించడానికి మరియు విక్రయించడానికి, సంభావ్య కొనుగోలుదారులతో సన్నిహితంగా ఉండటానికి మరియు మార్కెట్ సంబంధాలను నిర్మించడానికి వీలు కల్పిస్తుంది.

ఢిల్లీ, పంజాబ్, హర్యానా, ఉత్తరాఖండ్, రాజస్థాన్ మరియు ఉత్తరప్రదేశ్ నుండి కళాకారులు మరియు పాక నిపుణుల భాగస్వామ్యం.

లాఖ్ కి చుడియన్, చెక్క పెయింటింగ్, బ్లూ పాటరీ, ఎంబ్రాయిడరీ, బనారసి బ్రోకేడ్, ఫుల్కారీ, లెదర్ క్రాఫ్ట్, కార్పెట్, ఆభరణాలు మరియు చెక్క చెక్కడం వంటి సాంప్రదాయ కళ మరియు హస్తకళల ప్రదర్శన-కమ్-సేల్.

దేశంలోని వివిధ ప్రాంతాల నుండి జానపద కళాకారుల ప్రత్యక్ష ప్రదర్శనలను కలిగి ఉన్న సాంస్కృతిక ప్రదర్శనలు.

మైనారిటీ వర్గాల గొప్ప సాంస్కృతిక వారసత్వం మరియు వ్యవస్థాపక స్ఫూర్తిని ప్రోత్సహించేటప్పుడు మంత్రిత్వ శాఖ యొక్క సమ్మిళిత అభివృద్ధి ప్రయత్నాల గురించి ఎక్కువ అవగాహన పెంచడం పర్వ్ లక్ష్యం. సాంప్రదాయ కళాకారులను శక్తివంతం చేయడానికి, దేశీయ కళారూపాలను సంరక్షించడానికి మరియు వారిని స్థిరమైన జీవనోపాధితో అనుసంధానించడానికి ఇది విస్తృత ప్రయత్నంలో భాగం. వైవిధ్యం, స్థితిస్థాపకత మరియు పురోగతి యొక్క ఈ వేడుకలో భాగం కావాలని మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అందరినీ ఆహ్వానిస్తోంది.

# పారిశుధ్య పనులపై అలసత్వం వద్దు : సీహెచ్ రామకృష్ణ



ఖమ్మం, జూన్ 9: వచ్చేది వర్షాకాలం.. పారిశుధ్య పనులపై అలసత్వం వహించవద్దని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని కొత్తగూడెం ఏరియా సివిల్ ఏజీఎం సీహెచ్ రామకృష్ణ అన్నారు. మంగళవారం సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని కార్మిక ప్రాంతమైన రుద్రంపూర్ లో పర్యటించారు. ఏరియాలో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. కాలువల్లో పేరుకుపోయిన సిల్ట్‌ను ఎప్పటికప్పుడు తొలగించాలని లేకపోతే మురుగు పేరుకుపోయి దోమలకు ఆవాసంగా ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. చెత్తకుండీలో వేసిన చెత్తను తొలగించి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ చేయాలని సూచించారు, రుద్రంపూర్ లోని ఉద్యమస్ఫూర్తి ప్రాంగణం పక్కన ఉన్నటువంటి కాల్వలో వర్షాకాలంలో గుట్ట నుండి వర్షపు నీటితో ఉధృతంగా ప్రవహిస్తుందని కాల్వలో ఉన్నటువంటి చెత్త చెదరాన్ని తొలగించాలన్నారు.

లేకపోతే చెత్త మోరీల్లో చేరి వరదకు రోడ్డుమీదికి వస్తుందని అలా కాకుండా ఉండాలంటే వర్షాలు మొదలయ్యే లోపు పూర్తిగా సిల్ట్ తొలగిస్తే గత సంవత్సరం జరిగిన ఇబ్బందులు జరగకుండా ఉంటాయని వాటిని యుద్ధ ప్రాతిపదిన పనులు చేపట్టాలని సూచించారు. పనుల పైన రోజువారి పర్యవేక్షణ ఉండాలని, ఏరియాలోని పిచ్చి మొక్కలు దోమలు, విష సర్పాలకు ఆవాసాలుగా మారుతాయని, కావునా వాటిని తొలగించాలన్నారు. రోడ్లపై ఎక్కడెక్కడ వర్షం నీరు నిలుస్తుందో గుర్తించి తాత్కాలిక మరమ్మతులు చేపట్టి వర్షం నీరు నిల్వ లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఎస్ఈ అచ్యుతరామయ్య, మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ సుమంత్, సూపర్‌వైజర్ మాటేడు శ్రీనివాస్, ప్రైవేటు సూపర్‌వైజన్ షకీల్, సూర్యం ఉన్నారు.

# ఓరుగల్లు అంతర్జాతీయ క్రీడాకారులకు నిలయం : అజీజ్‌ఖాన్




హనుమకొండ జూన్ 10:: ఓరుగల్లు అంతర్జాతీయ క్రీడాకారులకు నిలయమని హనుమకొండ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, ఉమ్మడి వరంగల్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ అజీజ్‌ఖాన్ అన్నారు. హనుమకొండ జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియం(జేఎన్ఎస్)లో మంగళవారం రీజినల్ స్పోర్ట్స్, స్కూల్స్, సెలక్షన్స్ ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అజీజ్‌ఖాన్ హాజరై మాట్లాడుతూ అంతర్జాతీయ క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. హనుమకొండను క్రీడాహబ్‌గా చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.

హన్మకొండ జిల్లా యువజన, క్రీడాధికారి గుగులోతు అశోక్‌కుమార్ మాట్లాడుతూ హనుమకొండ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్‌లో 5 క్రీడాంశంలో శిక్షణ ఇస్తున్నామని, ఈ రీజినల్ స్పోర్ట్స్ స్కూల్లో జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, రెజ్లింగ్, హ్యాండ్‌బాల్, స్విమ్మింగ్ క్రీడాంశాలల్లో శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఈ 5 క్రీడాంశంలో మిగిలిన సీట్ల కోసం క్రీడాకారుల ఎంపికలు మంగళ, బుధవారాల్లో నిర్వహిస్తున్నట్లు, ఈ ఎంపికలకు తెలంగాణవ్యాప్తంగా సుమారు 300 మంది పాల్గొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాట్ అబ్జర్వర్లు డాక్టర్ రవికుమార్, నర్సింగరావు, స్వర్ణలత, సంతోష్, రెజ్లింగ్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కరీం, హ్యాండ్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్, డీఎస్ఏ కోచ్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతి సత్యనారాయణ ఎంపికపట్ల హర్షం వ్యక్తం చేసిన వేల్పుల మురళి

ఖమ్మం జూన్ 10 (నేటినిజం ప్రతినిధి) :తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన వైరాకు చెందిన నూతి సత్యనారాయణ ఎంపిక కావడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు, దళితరత్న అవార్డు గ్రహీత, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ వేల్పుల మురళి హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పటి నుండో క్రియాశీలకంగా పనిచేస్తున్న బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నూతి సత్యనారాయణకు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క ప్రధాన అనుచరుడిగా కొనసాగుతున్న నూతి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నియమించినందుకు దళిత సంఘ నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ ఆదేశాలతో పార్టీని మరింత ముందుకు తీసుకెళున్నారని వేల్పుల మురళి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్యాబినెట్లో మాదిగలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్న కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, సోనియా గాంధీ కి ప్రత్యేకంగా ఖమ్మం జిల్లా మాదిగల పక్షన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఎందుకంటే మాదిగలకు అడ్లూరి లక్ష్మణుకు మంత్రి పదవి రావడం పట్ల జిల్లాలో, రాష్ట్రంలో మాదిగలు కాంగ్రెస్ పార్టీ వైపు ఉండాలని పార్టీని పంచాయతీ, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలలో మాదిగల సత్తా చూపించి అధికారంలోకి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో కైవసం చేసుకోవాలని పార్టీని గెలిపించుకోవాలని అన్నారు.

# భారతదేశం ప్రపంచ వేదికపై ఇంటిగ్రేటెడ్ ఓషన్ డెవలప్‌మెంట్ మోడల్

న్యూఢిల్లీ, జూన్ 10:నీస్‌లో జరిగిన మూడవ ఐక్యరాజ్యసమితి మహాసముద్ర సమావేశం లో సముద్ర ఆరోగ్యంపై తక్షణ ప్రపంచ చర్య కోసం భారతదేశం పిలుపునిచ్చింది, కేంద్ర భూ శాస్త్రాల మంత్రి (స్వతంత్ర బాధ్యత), డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రపంచ మహాసముద్ర ఒప్పందం కోసం ఒత్తిడి చేయడం మరియు డీప్-సీ అన్వేషణ, సముద్ర ప్లాస్టిక్ శుభ్రపరచడం మరియు స్థిరమైన మత్స్య సంపదలో ప్రధాన పురోగతిని ఆవిష్కరించారు.

భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ, డాక్టర్ జితేంద్ర సింగ్ డీప్ ఓషన్ మిషన్ యొక్క రాబోయే మానవ సబ్‌మెర్సిబుల్, దేశవ్యాప్తంగా సింగిల్-యూజ్ ప్లాస్టిక్ నిషేధం మరియు ₹80 బిలియన్లకు పైగా విలువైన బ్లూ ఎకానమీ ప్రాజెక్టులపై పురోగతిని హైలైట్ చేశారు. భారతదేశం కూడా ః౦బిఎ ఒప్పందం యొక్క వేగవంతమైన ఆమోదానికి మద్దతు ఇచ్చింది, చట్టబద్ధంగా కట్టుబడి ఉండే గ్లోబల్ ప్లాస్టిక్స్ ఒప్పందాన్ని సమర్థించింది మరియు 'హంఊంఎ' డిజిటల్ ఓషన్ డేటా పోర్టల్‌ను ప్రారంభించింది, ఇది ప్రపంచ సముద్ర పాలనలో దాని పెరుగుతున్న నాయకత్వాన్ని నొక్కి చెబుతుంది.

"సముద్రాన్ని సంరక్షించడానికి మరియు స్థిరంగా ఉపయోగించడానికి చర్యలను వేగవంతం చేయడం మరియు అన్ని నటులను సమీకరించడం" అనే థీమ్‌తో ఫ్రాన్స్ మరియు కోస్టారికా కలిసి నిర్వహిస్తున్న ఈ సమావేశంలో డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రసంగిస్తూ, సుస్థిర అభివృద్ధి లక్ష్యం 14: నీటి అడుగున జీవితం పట్ల భారతదేశం యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించారు. సైన్స్, ఆవిష్కరణ మరియు సమ్మిళిత భాగస్వామ్యాల ద్వారా సముద్ర క్షీణతను తిప్పికొట్టడంపై భారతదేశం యొక్క చొరవలు ఎలా లక్ష్యంగా పెట్టుకున్నాయో ఆయన వివరించారు.

2026 నాటికి భారతదేశం యొక్క మొట్టమొదటి మానవ సహిత సబ్‌మెర్సిబుల్‌ను అమలు చేయనున్న డీప్ ఓషన్ మిషన్ యొక్క 'సముద్రయాన్' ప్రాజెక్ట్‌లో పురోగతి ఒక ముఖ్యమైన ముఖ్యాంశం. ఈ ప్రాజెక్ట్ 6,000 మీటర్ల వరకు సముద్ర లోతులను అన్వేషించడం లక్ష్యంగా పెట్టుకుంది మరియు ఇది భారతదేశ శాస్త్రీయ సామర్థ్యంలో ఒక పెద్ద ముందడుగుగా పరిగణించబడుతుంది.

డాక్టర్ జితేంద్ర సింగ్ భారతదేశ సముద్ర రక్షిత ప్రాంతాలను విస్తరించడం గురించి కూడా మాట్లాడారు, ఇవి ఇప్పుడు ప్రత్యేక ఆర్థిక మండలంలో 6.6% ఆక్రమించి, ప్రపంచ జీవవైవిధ్య లక్ష్యాలకు దోహదం చేస్తాయి.

# వేములవాడలో మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి : బాలుసాని వంశీకృష్ణ

రాజన్న సిరిసిల్ల, జూన్ 10: వేములవాడ నియోజకవర్గ పరిధిలో మహిళల కోసం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని బీసీ విద్యార్థి సంఘం నాయకుడు బాలుసాని వంశీకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రైవేటు డిగ్రీ కళాశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్ డిగ్రీ కళాశాలలు ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆధారపడి విద్యను అందిస్తున్నాయని ప్రకటిస్తున్నప్పటికీ, ప్రభుత్వరంగంలో రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండడంతో, విద్యార్థులపై ఫీజుల మోత మోపుతున్నట్లు వంశీ కృష్ణ తెలిపారు. ముఖ్యంగా పరీక్షల సమయాల్లో విద్యార్థులపై ఒత్తిడి తేవడం, ఫీజుల పేరుతో మానసికంగా వేధించడమన్నవి విపరీతంగా పెరిగాయని అన్నారు.

పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని వెంటనే వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో మహిళల కోసం ఒక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఇది మహిళా విద్యార్థుల భవిష్యత్తుకు దోహదం చేస్తుందని, గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు అండగా నిలుస్తుందని వంశీ కృష్ణ తెలిపారు.

ఆహ్వానము

డా॥ ఓలేటి ఉమా సరస్వతి పద్యకవితాసంపుటి

జీవన సౌరభాలు

ఆవిష్కరణ మహోత్సవం

సభాధ్యక్షులు: శ్రీ గుత్తికొండ సుబ్బారావు గారు
అధ్యక్షులు, కృష్ణాజిల్లా రచయితల సంఘం

ముఖ్య అతిథి: శ్రీ మండలి బుద్ధప్రసాద్ గారు
ప్రముఖ భాషావేత్త, అవనిగడ్డ శాసన సభ్యులు

గౌరవ అతిథి: డా॥ జి.వి.పూర్ణచందు గారు
ప్రధాన కార్యదర్శి, కృష్ణాజిల్లా రచయితల సంఘం

పుస్తక సమీక్ష: డా॥ గుమ్మా సాంబశివరావు గారు
ప్రముఖ సాహితీవేత్త

గ్రంథ స్వీకర్త: శ్రీ బత్తినపాటి షణ్ముఖన్ గారు
లీడ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, వెల్స్ ఫార్గో

తేది: 15 జూన్ 2025 ఆదివారం సాయంత్రం 5.30 లకు
వేదిక: విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటి హాల్, సబ్ కోర్టులు ఎదురుగా, విజయవాడ

కృష్ణాజిల్లా రచయితల సంఘం సౌజన్యంతో

# పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దూరం : మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి




నల్గొండ, జూన్ 10:ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే వ్యాధులు దూరం అవుతాయని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీల్లో చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 9వ వార్డులో తడి పొడి చెత్త, ఎరువు తయారీ విధానంపై ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా తడి ? పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య వాహనాలు వచ్చిన సమయంలో దాంట్లో వేయాలని కోరారు. అనంతరం మురుగు కాల్వలు పూడిక తీయించారు. నిరుపేద మహిళలను గుర్తించి సమభావన సంఘాలు ఏర్పాటు చేయడానికి సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, మెప్మాలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

కుక్కల బెడద నివారించాలని బీజేపీ నాయకుల వినతి

నేరేడుచర్ల మున్సిపాలిటీలో కుక్కల బెడదను నివారించి, ప్రజలను కాపాడాలని కోరుతూ బీజేపీ నాయకులు మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రోజు రోజుకు విపరీతంగా పెరిగిపోతున్న కుక్కలు ప్రజలపై దాడులు చేస్తున్నాయన్నారు. వాటి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక పీహెచ్‌సీలో కుక్కలు కరిస్తే సరైన మందులు కూడా అందుబాటులో లేవన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో బీజేపీ పట్టణాధ్యక్షుడు కొణతం నాగిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు సంకలమద్ది సత్యనారాయణ రెడ్డి, జిల్లా నాయకులు తాళ్ల నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఉపాధ్యక్షులు కాంపల్లి నారాయణ రెడ్డి, సభ్యులు దేవిరెడ్డి నాగిరెడ్డి, కిరణ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు అసంతృప్తితో ఉన్న మాట వాస్తమే : ఎమ్మెల్యే దానం నాగేందర్



హైదరాబాద్, జూన్ 10: గ్రేటర్ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు అసంతృప్తితో ఉన్న మాట వాస్తమేనని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పష్టం చేశారు. సామాజిక న్యాయం పాటిస్తూ మంత్రివర్గ విస్తరణను సీఎం రేవంత్ రెడ్డి చేపట్టారని ఆయన తెలిపారు. మంగళవారం ఆదర్శ్ నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో షేక్‌పేట మండలం పరిధిలోని 77 మంది, ఖైరతాబాద్ మండలం పరిధిలోని 62 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్య క్రమం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే దానం నాగేందర్ మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ఆర్థికంగా వెనుకబడిన పేదలకు ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. తెల్లరేషన్ కార్డులు ఇచ్చేందుకు అధికారులు ఇబ్బందులు పడితే తన దృష్టికి తీసుకువస్తే రేషన్ కార్డులు ఇప్పించే బాధ్యత తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ పథకంలో భాగంగా ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. ప్రభుత్వపరంగా వచ్చే ప్రతి పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీలో కమిట్‌మెంట్ ఉండదని, పనిచేసే వారికి పదవులు వస్తాయని తెలిపారు.

కాంగ్రెస్ చరిత్రలోనే మంత్రి వర్గంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని, నూతనంగా మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన వారికి అభినందనలు తెలిపారు. జీహెచ్ఎంసీ పరిధి నుంచి ఎవరికైనా మంత్రి పదవి దక్కే అవకాశం ఉందా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు దానం నాగేందర్ స్పందిస్తూ, దానికి ఇంకా సమయం ఉందని, అందరూ వేచి చూడాల్సి ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సోమాజిగూడ కార్పొరేటర్ సంగీత యాదవ్, కాంగ్రెస్ నాయకులు మామిడి నర్సింగ్ రావు, భారతీనాయక్, షరీఫ్, అరుణ్, శివ పాల్గొన్నారు.

# పత్తి సాగులో చేయకూడని పనులు : ఏఓ పద్మజ

నల్గొండ, జూన్ 10:పట్టా పాసుబుక్ ఉన్న రైతులందరూ తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని మునుగోడు మండల ఏఓ పద్మజ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కొరటికల్ గ్రామంలో గల రైతు వేదికలో ఫార్మర్ రిజిస్టర్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. పత్తి పంట సాగులో చేయాల్సిన పనులను వివరించారు. తొలకరిలో కనీసం 60 మి.మీ. వర్షం కురిసిన తర్వాత విత్తనాలు విత్తుకుంటే భూమిలో వేడి తగ్గి మొలక శాతం బాగుంటుందన్నారు.

నేల స్వభావం, నీటి వసతులను దృష్టిలో ఉంచుకుని సరైన రకాలను ఎంపిక చేసుకోవాలన్నారు.

పత్తిలో తప్పనిసరిగా అంతర పంటలు వేయాలని సూచించారు. ఎరువులను భూమి లోపల మొక్కకు దగ్గరగా పడేటట్లు గొర్రుతో గానీ / చేతితోగానీ వేయాలన్నారు. కాంప్లెక్స్ ఎరువులను ఎట్టి పరిస్థితుల్లో పైపాటుగా వేయకూడదన్నారు. నత్రజని, పొటాష్ ఎరువులను మాత్రమే పైపాటుగా వేసుకోవాలన్నారు.

పురుగు మందులను విచక్షణా రహితంగా వాడకూడదన్నారు. గులాబీ రంగు పురుగు ఉధృతి గమనించడానికి, రెక్కల పురుగు నియంత్రణకు లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలన్నారు.

పత్తి తర్వాత జనవరిలో పప్పుధాన్యపు పంటలైన పెసర, మినుము పంటలు వేసుకుని మంచి దిగుబడిని పొంది, భూసారాన్ని పెంచుకోవచ్చన్నారు.

# కవులు,కళాకారులు, కార్మికులకు కర్షకులకు వల్లూరి ఫౌండేషన్ ఘన సన్మానం

## -పలువురికి డాక్టరేట్ ప్రదానం

హైదరాబాద్ జూన్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );తెలంగాణ ఫార్మేషన్ డే ఆన్యువల్ అవార్డు ఫంక్షన్ బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగింది. తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ సౌజన్యంతో జి జి ఎస్ వల్లూరి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీనివాస్ రాజు అధ్యక్షత జరిగిన ఈఅవార్డు ఫంక్షన్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజిగిరి అడిషనల్ డిసిపి వెంకటరమణ మరియు సినీ రంగ ఆర్టిస్టులు మాజీ మంత్రివర్యులు బాబు మోహన్ చేతుల మీదుగా అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ మాట్లాడుతూ సామాజిక చేసే కవులు కళాకారులకు వివిధ రంగాల కార్మికులకు కర్షకులకు సోషల్ వర్క్ యాక్టివేట్ నిర్వహిస్తున్నట వంటి వారిని గుర్తించి మీ వల్లూరి ఫౌండేషన్ ద్వారా అవార్డు ఇస్తున్నార ంటే మంచి శుభ పరిణామమన్నారు. ఇలాంటి ఇంకెన్నో కార్యక్రమాలు చేయా లని అదేవిధంగా ఈ సమాజంలో ఉన్న పేదవారిని కూడా గుర్తించి మీ ఫౌండేషన్ ద్వారా ముందుకు తీసుకువెళ్లాలని తాను భావిస్తునా నన్నారు. అదేవిధంగా వల్లూరి ఫౌండేషన్ ద్వారా అక్కనపల్లి శ్రీనివాస్ చారి ఈసీఐఎల్ కి చెందిన వ్యక్తి లెజెండ్స్ సోషల్ సర్వీస్ అండ్ కల్చలేర్ ఆర్గనైజేషన్ పౌండర్ చైర్మన్ని పలు సేవా కార్యక్రమాలు చేస్తూ ఉంటే వారిని గుర్తించి డాక్టరేట్ పట్టా సర్టిఫికెట్ మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ గారు మరియు మాజీ మంత్రి వర్యులు బాబు మోహన్ చేతుల మీదుగా వారికి డాక్టరేట్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. వారితోపాటు 25 నుంచి 30 మంది వరకు అవార్డ్స్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సినీ ఆర్టిస్టులు దైవాజ్ఞ శర్మ వల్లూరి ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లింగం ,రాంపల్లి మాజీ సర్పంచ్ మల్లేష్ , జై భీమ్ ఫౌండేషన్ చైర్మన్ బందెల యాదగిరి, సింగర్ కృష్ణవేణి, భాష్పాక యాదగిరి , బండపల్లి మల్లేష్, మచ్చ చంద్రయ్య, వల్లూరి ఫౌండేషన్ కార్యవర్గ సభ్యురాలు కుంకుమ భారతి పాల్గొన్నారు.




# 146 కోట్లకు చేరుకున్న భారత దేశ జనాభా

### -ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా నిలువనున్న భారత్
### -యూఎన్ డెమోగ్రాఫిక్ రిపోర్టులో వెల్లడి

న్యూఢిల్లీ జూన్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );: 2025 సంవత్సరంలో భారత దేశ జనాభా 146 కోట్లకు చేరుకుంటుందని ఐక్యరాజ్యసమితి ఓ నివేదిక రిలీజ్ చేసింది. ప్రపంచంలో అత్యధిక జనాభా కలిగిన దేశంగా భారత్ నిలుస్తుందని యూఎన్ డెమోగ్రాఫిక్ రిపోర్టులో తెలిపారు. దేశంలో పునరుత్పత్తి శాతం పడిపోయినట్లు ఆ రిపోర్టులో వెల్లడించారు. యూఎన్ఎఫ్‌పీఏ 2025 స్టేట్ ఆఫ్ వరల్డ్ పాపులేషన్ రిపోర్టులో ఈ విషయాన్ని తెలిపారు. లక్షల సంఖ్యలో జనం ఫెర్టిలిటీ లక్ష్యాలను అందుకోవడం లేదని ఆ రిపోర్టులో చెప్పారు. ఇది నిజమైన సంక్షోభంగా మారుతోందని, దీనికి గల కారణాలు కూడా భిన్నంగా ఉన్నాయని, శృంగారం.. కాంట్రాసెప్షన్, ఫ్యామిలీ అంశాల్లో అవగాహన మారడం వల్ల ఈ సమస్య తలెత్తినట్లు ఆ రిపోర్టులో తెలిపారు. భారత్‌లో ఫెర్టిలిటీ రేటు తగ్గిందని, ఆ రేటు 1.9 శాతానికి తగ్గినట్లు రిపోర్టులో వెల్లడించారు. ఆ రేటు కనీసం 2.1గా ఉండాల్సి ఉంది. అంటే భారతీయ మహిళలు సగటున తక్కువ మంది పిల్లలకు జన్మనిస్తున్నట్లు అంచనా వేశారు. బర్త్ రేట్ స్లోగానే ఉన్నా.. దేశంలో యువత జనాభా బాగానే ఉన్నట్లు పేర్కొన్నారు. 0 నుంచి 14 ఏళ్ల వారి సంఖ్య 24 శాతంగా, 10 నుంచి 19 ఏళ్ల వారి సంఖ్య 17 శాతంగా, 19 నుంచి 24 వరకు 26 శాతంగా ఉన్నట్లు తేల్చారు. 15 నుంచి 64 ఏళ్ల వర్కింగ్ గ్రూపులో ఉన్నవారి సంఖ్య 68 శాతంగా ఉన్నట్లు తెలిసింది. 65 ఏళ్లు దాటిన వారి సంఖ్య ఏడు శాతంగా ఉంది. అయితే భవిష్యత్తులో వయోవృద్ధుల సంఖ్య పెరిగే అవకాశాలు ఉన్నాయి. 2025లో పుట్టిన వారి జీవన కాల అంశాన్ని నిర్ధారించారు. సగటున మగవాళ్లు 71 ఏళ్లు, ఆడవాళ్లు 74 ఏళ్లు బ్రతికే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేశారు. భారత జనాభా త్వరలో 150 కోట్లకు చేరుకుంటుందని, ఆ తర్వాత 170 కోట్ల వరకు వెళ్తుందని, అయితే మరో 40 ఏళ్లలో ఆ జనాభా తరుగుదల స్టార్ట్ అవుతుందని రిపోర్టులో పేర్కొన్నారు.

# జాతీయ భద్రతా సలహా బోర్డు సభ్యుడిగా సతీశ్‌రెడ్డి

న్యూఢిల్లీ, జూన్ 10:జాతీయ భద్రతా సలహా బోర్డు (ఔెం) సభ్యుడిగా డీఆర్డీవో మాజీ చైర్మన్ సతీశ్‌రెడ్డి నియామకమయ్యారు. రెండు సంవత్సరాల పాటు ఆయన బోర్డు సభ్యుడిగా కొనసాగనున్నారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం రా మాజీ చీఫ్ అలోక్ జోషీ నేతృత్వంలోని జాతీయ సలహా బోర్డును ఏర్పాటు చేసిన విసయం తెలిసిందే. ఈ బోర్డు ప్రధాని నేతృత్వంలోని జాతీయ భద్రతా కౌన్సిల్‌కు పలు సూచనలు చేస్తుంది. జాతీయ భద్రతా సలహా బోర్డును ఇటీవలే పునర్వ్యవస్థీకరించి.. రా మాజీ చీఫ్ అలోక్ జోషి నేతృత్వంలోని బోర్డును ఏర్పాటు చేసింది.

ఈ బోర్డులు ఏడుగురు సభ్యుల్లో ఆరుగురిని ఇప్పటికే కేంద్రం నియనించింది. ఇందులో మాజీ వెస్టన్ ఎయిర్ కమాండర్ ఎయిర్ మార్షల్ పీఎం సిన్హా, ఆర్మీ సదరన్ మాజీ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏకే సింగ్, రియర్ అడ్మిరల్ మోంటీ ఖన్నా, విశ్రాంతి ఐపీఎస్ అధికారులు రాజీవ్ రంజన్ వర్మ, మన్మోహన్ సింగ్, మాజీ విదేశాంగ శాఖ అధికారి బీ వెంకటేశ్ వర్మను బోర్డు సభ్యులను నియమించింది. తాజాగా రక్షణ రంగ నిపుణుడు, డీఆర్డీవో మాజీ చైర్మన్ సతీశ్‌రెడ్డికి సైతం చోటు కల్పించింది. ప్రస్తుతం ఆయన ఏపీ ప్రభుత్వ సలహాదారుగా కొనసాగుతున్నారు.

# అకడమిక్ క్యాలెండర్ విడుదల

హైదరాబాద్, జూన్ 10:రాష్ట్రంలో జూన్ 12 నుంచి పాఠశాలలు పున: ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యా శాఖ అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. 2025-26 విద్యా సంవత్సరంలో పరీక్షలు, సెలవుల తేదీలను వెల్లడించింది.

ఈ మేరకు అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది. 2025 -26 విద్యా సంవత్సరంలో స్కూళ్లకు 230 వర్కింగ్ డేస్ ఉంటాయని తెలిపింది. 2025, జూన్ 12న క్లాసులు ప్రారంభం కానుండగా 2026, ఏప్రిల్ 23న లాస్ట్ వర్కింగ్ డేగా పేర్కొంది. జూన్ 11 వరకు వేసవి సెలవులు ఉండనున్నాయి. ఎస్ఏ 1 పరీక్షలు అక్టోబర్ 24 - 31 వరకు, ఎస్ఏ 2 ఏప్రిల్ 10 - 18 వరకు ఉంటాయి. మధ్య మధ్యలో ఫార్మేటివ్ అసెట్‌మెంట్ ఎగ్జామ్స్ ఉంటాయి.

దసరాకు సెప్టెంబర్ 21 - అక్టోబర్ 3 వరకు, క్రిస్మస్‌కు డిసెంబర్ 23 – 27 వరకు, సంక్రాంతికి జనవరి 11 - 15 వరకు సెలవులు ఉండనున్నాయి. విద్యార్థులకు సకాలంలో సిలబస్ పూర్తి చేసేలా పాఠశాల ప్రారంభం నుంచే చర్యలు చేపట్టాలని విద్యాశాఖ ఆదేశించింది.

టెన్త్ విద్యార్థులకు 2026 జనవరి 10లోపు సిలబస్ పూర్తి చేయాలని పేర్కొంది. అప్పటి నుంచి ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ వరకు రివిజన్ చేపట్టాలని సూచించింది. ఒకటి నుంచి తొమ్మిదో తరగతి విద్యార్థులకు 2026 ఫిబ్రవరి 28లోగా సిలబస్ పూర్తి చేయాలని ఆదేశించింది.

# రాష్ట్రంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి.. ప్రభుత్వానికి విద్యార్థుల తల్లిదండ్రుల విజ్ఞప్తి




హైదరాబాద్, జూన్ 10: దేశ సుభిక్షం కోసం భావిభారత సైనికులను అందించేందుకు రాష్ట్రంలోనూ సైనిక్ స్కూల్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నేషనల్ డిఫెన్స్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. ప్రస్తుతం తెలంగాణ విద్యార్థులు ప్రస్తుత ఏపీలోని కోరుకొండ, కలికిరి సైనిక్ స్కూళ్లలో విద్యార్థులు ప్రైవేట్‌గా అడ్మిషన్లు పొంది చదువును పూర్తి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ ప్రాంతానికి చెందిన విద్యార్థులను ఇటీవల నాన్‌లోకల్‌గా పేర్కొంటూ సైనిక్ సకూల్ సర్క్యూలర్ జారీ చేయడంతో ఇక్కడి విద్యార్థుల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారిందని డాక్టర్ కృష్ణారెడ్డి అన్నారు. అందుకే రాష్ట్రంలోనూ సైనిక్ స్కూల్‌ను ఏర్పాటు చేసినట్లయితే వారి కష్టాలు తీరి కలలు సాకరమవుతాయని పేర్కొన్నారు. గతంలోనూ అప్పటి బీఆర్ఎస్ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సైతం సైనిక్ స్కూల్ ప్రస్తావన తీసుకువచ్చారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి సైనిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ సైనిక పాఠశాల పేరెంట్స్ అసోసియేసన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాము సాగర్, ఐలయ్య, పోచయ్య ముదిరాజ్ పాల్గొన్నారు.

# దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ ఆలయ ఈఓగా నాగిరెడ్డి

నల్లగొండ సిటీ, జూన్ 10 : నల్లగొండ జిల్లా కనగల్ మండలంలోని దర్వేశిపురం శ్రీరేణుక ఎల్లమ్మ అమ్మవారి దేవస్థానం నూతన ఈఓగా అంబటి నాగిరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆయన మంగళవారం జిల్లా కేంద్రంలోని ఉమ్మడి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో ఉత్తర్వులను స్వీకరించారు. అనంతరం దేవాలయం వద్దకు వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. నాగిరెడ్డికి ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ చంద్రంగౌడ్, జూనియర్ అసిస్టెంట్ ఉపేందర్‌రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు నాగోజు మల్లాచారి, అర్చకులు చిల్కమర్రి శ్రావణ్‌కుమారాచార్యులు, దామోదర్, సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. కాగా ఇప్పటి వరకు ఇక్కడ ఈఓగా విధులు నిర్వహించిన జె.జయరామయ్య దేవాలయం నిర్వహణలో అలసత్వం వహిస్తుండటంతో బదిలీ వేటు వేసినట్లు తెలుస్తోంది. ఆలయంలో అవసరం లేనప్పటికి అర్చకులను నియమించాలనే ఉద్దేశ్యంతో ప్రయత్నాలు సాగించారని, మరోవైపు ఈ నెల 5 నుంచి 7వరకు జరిగిన అమ్మవారి బ్రహోత్సవాల్లోనూ ప్రొటోకాల్ పాటించకుండా వ్యవహరించారనే ఆరోపణలు ఉన్నాయి.

# ముత్యపు కవచం ధరించిన శ్రీవారు.. తిరుమలలో వైభవంగా జ్యేష్ఠాభిషేకం..!



తిరుపతి, జూన్ 10: కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి సన్నిధిలో జ్యేష్ఠాభిషేకం వేడుకలు వేడుకలు కొనసాగుతున్నాయి. రెండో రోజు మంగళవారం శ్రీదేవి భూదేవి సమేత మలయప్పస్వామివారు ముత్యపు కవచం ధరించి నాలుగు మాడ వీధుల్లో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. అంతకుముందు ఉదయం 6.30 గంటలకు మలయప్పస్వామివారు ఉభయనాంచారులతో కలిసి శ్రీవారి ఆలయంలోని సంపంగి ప్రాకారానికి వేంచేపు చేశారు. ఉదయం 8 గంటలకు ఆలయ అర్చకులు, వేదపారాయణదారులు శాస్త్రోక్తంగా మహాశాంతి హోమం నిర్వహించారు.

అనంతరం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు మలయప్ప స్వామివారికి, దేవేరులకు అభిదేయక అభిషేకాన్ని కనులపండువగా చేపట్టారు. సాయంత్రం స్వామివారికి ముత్యపు కవచ సమర్పణ వేడుకగా నిర్వహించారు. అనంతరం సహస్రదీపాలంకార సేవలో స్వామి ముత్యపు కవచంలో భక్తులను అనుగ్రహించారు. కాగా, సంవత్సరానికి ఒకసారి మాత్రమే ముత్యపు కవచాన్ని ధరించిన స్వామివారి ముగ్ధమనోహర రూపాన్ని చూసి భక్తులు తన్మయత్వం చెందారు. కార్యక్రమంలో తిరుమల పెద్ద జీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టీటీడీ అదనపు ఈవో వెంకటయ్య చౌదరి, డిప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

# కార్మికులు తప్పనిసరిగా బీమాను కలిగి ఉండాలి

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ




కరీంనగర్, జూన్ 10:ప్రతీ కార్మికుడు బీమాను తప్పనిసరిగా కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణ శ్రీ పేర్కొన్నారు. మంగళవారం ఎన్టీపీసీ కాకతీయ ఫంక్షన్ హాల్‌లో ఎస్‌బీఐ మున్సిపల్ కాంప్లెక్స్ బ్రాంచీ, రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో జరిగిన ఇన్సూరెన్స్ మేళా కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

ప్రమాదాలలో పారిశుధ్య కార్మికులు, హెల్త్ వర్కర్స్ మరణిస్తే వారి కుటుంబానికి కొంత పరిహారం అందేలా ప్రతీ కార్మికుడు బీమాను కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో అవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతుల్లో పనిచేస్తున్న వివిధ పారిశుధ్య కార్మికులు, హెల్త్ వర్కర్లకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాలపై అవగాహన కల్పించారు. బీమా సౌకర్యం కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని.. ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# కెసిఆర్‌తో మరోసారి హరీష్ రావు భేటీ

గజ్వేల్ జూన్ 10 (ఎక్స్ ప్రెస్ న్యూస్ );కాళేశ్వరం కమిషన్ విచారణ నేపథ్యంలో మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తో మరోసారి హరీష్ రావు భేటీ అయ్యారు.

మంగళవారం ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లిన హరీష్ రావు, కెసిఆర్ తో సమావేశమయ్యారు. రేపు కాళేశ్వరం కమిషన్ ముందు కెసిఆర్ హాజరుకానున్నారు. దీంతో కమిషన్ ముందు చెప్పాల్సిన అంశాలపై హరీశ్ రావుతో కెసిఆర్ చర్చిస్తున్నట్లు సమాచారం. కాగా, నిన్న జస్టిస్ ఘోష్ కమిషన్ ముందు హరీశ్ రావు విచారణకు హాజరైన సంగతి తెలిసిందే. విచారణ తర్వాత నేరుగా ఫామ్ హౌస్ కు వెళ్లిన హరీష్ రావు, కెసిఆర్ తో దాదాపు 5 గంటల పాటు భేటీ అయ్యారు. కాగా, ఈ నెల 6న బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ను కమిషన్ విచారించింది.

# అంగన్వాడీలలో అడ్మిషన్లు షురూ.. జూన్ 10 నుంచి అమ్మ మాట.. అంగన్వాడీ బాట..

హైదరాబాద్, జూన్ 10: అంగన్వాడీ కేంద్రాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ అడ్మిషన్లు ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా జూన్ 10 నుంచి 17 వరకు అమ్మ మాట.. అంగన్వాడీ బాట కార్యక్రమం చేపట్టనున్నారు. బస్తీలలో ఇంటింటికి వెళ్లి తల్లి ఒడి విడిచిన ఐదేండ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించేందుకు అడ్మిషన్ డ్రైవ్ చేపట్టనున్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ఐదేండ్లు దాటిన అంగన్వాడీ చిన్నారులను పాఠశాలల్లో చేర్పించనున్నారు. ఇందులో భాగంగా మంగళవారం విద్యా శాఖ అధికారులు రహ్మత్ నగర్ డివిజన్‌లో అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి స్థానిక కేంద్రాల్లో పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని అవగాహన కల్పించారు. కాగా అంగన్వాడీ కేంద్రాలలో ఐదేండ్ల లోపు చిన్నారులను చేర్చుకునేందుకు అమ్మ మాట.. అంగన్వాడీ బాట చేపట్టనున్నారు

# ఆకట్టుకున్న సెల్ఫీ విత్ చైల్డ్



ఖమ్మం జూన్ 10 : అంగన్‌వాడీ కేంద్రాల పునఃప్రారంభ వేడుకలు ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో మంగళవారం సంబురంగా జరిగాయి. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని ఐసీడీఎస్ సెక్టార్ల పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ వేడుకలు జరగడంతో ఆయా గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. గుర్రాలపాడు అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన వేడుకకు జిల్లా సంక్షేమ అధికారి రామ్ గోపాల్ రెడ్డి, ఐసీడీఎస్ ఖమ్మం రూరల్ ప్రాజెక్టు అధికారి కమల ప్రియ హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్రానికి నూతనంగా వచ్చిన పిల్లలకు అధికారులు స్వాగతం పలికారు. చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో అమల్లోకి రాబోతున్న ఎగ్ బిర్యాని వంటకం రుచి చూపించారు. ఆటపాటలతో కూడిన బోధన అంశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు అంగన్‌వాడీ కేంద్రంలో సెల్ఫీ విత్ చైల్డ్ ప్రోగ్రాంలో భాగంగా చిన్నారులతో సరదాగా సెల్ఫీలు దిగారు. అంగన్‌వాడీ కేంద్రాల బలోపేతానికి పిల్లల తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని ఈ సందర్భంగా అధికారులు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జ్యోతి, హెల్పర్ నీలిమ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బంగారం కొనుగోలుదారులకు గుడ్‌న్యూస్.. భారీగా పడిపోయిన వెండి ధర..!

హైదరాబాద్, జూన్ 10:బంగారం ధరలు కొనుగోలుదారులకు ఊరటనిచ్చాయి. ఆభరణాల వ్యాపారులు, స్టాకిస్టుల అమ్మకాలతో ధరలు దిగివచ్చాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.100 తగ్గి.. తులానికి రూ.97,670కి పతనమైంది. అలాగే, 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.100 తగ్గి.. తులం రూ.97,250కి చేరుకుంది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ధ్రువీకరించింది.

ఏడు రోజుల ర్యాలీ తర్వాత మంగళవారం వెండి ధరలు భారీగా పడిపోయాయి. రూ.1000 తగ్గి కిలోకు రూ.1,07,100కి తగ్గింది. విదేశీ మార్కెట్‌లో స్పాట్ బంగారం స్వల్పంగా పెరిగి ఔన్సుకు 3,329.12 డాలర్లకు చేరుకుంది. స్పాట్ వెండి 0.3 శాతం తగ్గి ఔన్సుకు 36.64కి చేరుకుంది.

అమెరికా, చైనా మధ్య వాణిజ్యం అంచనాలు బంగారం ధరను తగ్గించాయని రిలయన్స్ సెక్యూరిటీస్ సీనియర్ విశ్లేషకుడు శ్రీరామ్ అయ్యర్ తెలిపారు.

లండన్‌లో చైనా, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతుండగా.. ఇది ప్రపంచంలోని రెండు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఒప్పందంపై ఎన్నో ఆశలున్నాయి. ఈ వారం బంగారం ధరల్లో అస్థిరత పెరిగే అవకాశాలున్నట్లుగా వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

ఇదిలా ఉండగా.. హైదరాబాద్‌లో బంగారం ధరలను పరిశీలిస్తే.. 24 క్యారెట్ల గోల్డ్ రూ.97,580 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి రూ.89,450 పలుకుతుదున్నది. ఇక వెండి కిలో రూ.1.19లక్షలు పలుకుతున్నది.

# పంచాయతీ ఎన్నికల్లో దివ్యాంగులకు రిజర్వేషన్ కల్పించాలి : గిద్దె రాజేశ్

నల్గొండ, జూన్ 10:పంచాయతీ ఎన్నికల్లో దివ్యాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని భారత దివ్యాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సూర్యాపేట జిల్లా చివ్వెంల మండలం గుంపుల గ్రామంలో నిర్వహించిన ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రేవంత్ రెడ్డి ఏడాదిన్నర పాలనలో దివ్యాంగుల సంక్షేమ శాఖకు నేటికీ మంత్రిని నియమించకపోవడం బాధాకరమన్నారు. దివ్యాంగులను రాజకీయ నాయకులు కేవలం ఓటు బ్యాంక్ రాజకీయాల కోసమే వాడుకుంటూ రాజకీయ పబ్బం గడుపుతున్న తీరును దివ్యాంగ సమాజం గమనిస్తుందన్నారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అదే నెల నుంచి దివ్యాంగుల పింఛన్లు రూ.6 వేలు పెంచుతామని, ఆర్టీసీలో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో దివ్యాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలో మహిళా శిశు సంక్షేమ శాఖలో విలీనమై ఉన్న దివ్యాంగుల సంక్షేమ శాఖను ప్రత్యేక శాఖగా గుర్తించి ప్రత్యేక అధికారులను నియమిస్తామని, బ్యాక్‌లాగ్ ఉద్యోగాలను గుర్తించి ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పినట్లు తెలిపారు. కాగా వాటిలో ఏ ఒక్కటీ కూడా నెరవేర్చలేదన్నారు. వెంటనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం దివ్యాంగ సమాజంపై వివక్షను విడనాడి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లూరి ఈదయ్య బాబు, జిల్లా సీనియర్ నాయకులు ఉప్పునూతల నరసయ్య, సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మున్న మధు యాదవ్ పాల్గొన్నారు.

# పూసలపాడులో చిరుత సంచారం.. ఆందోళనలో గ్రామస్తులు

నల్గొండ, జూన్ 10: మరికల్ మండలంలోని పూసలపాడు గ్రామంలోని సంజీవ కొండ సమీపంలోని నిచ్చెనగట్టుపై మంగళవారం చిరుత సంచరించింది. గతంలో కూడా ఈ గట్టుపై చిరుత పశువులను వేటాడి చంపినట్లు గ్రామస్తులు తెలిపారు. చిరుత సంచారంతో గ్రామస్తులు భయాందోళన గురవుతున్నారు. అటవీ శాఖ అధికారులు స్పందించి చిరుత భారీ నుంచి రక్షించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ విషయమై బీట్ అధికారి మల్లేష్‌ను వివరణ కోరగా ఉన్నతాధికారుల దృష్టికి చిరుత సంచారం చేస్తున్న విషయం తెలియజేస్తానని తెలిపారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas. **RNI No.52865/93.** E-mail :netinijam93@gmail.com.